క్రైమ్ మిర్రర్ ®
THE
Voice of Anti Corruption

హైదరాబాద్
22-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 182

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## కాసాని జ్ఞానేశ్వర్ రీఎంట్రీ!

కుమారుడు వీరేష్ కోసం మళ్లీ యాక్టివ్ రాజకీయాలు

హైదరాబాద్ పట్టభద్రుల స్థానంపై గురి

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** కాసాని జ్ఞానేశ్వర్.. దశాబ్దాలుగా తెలుగు రాజకీయాల్లో ప్రముఖంగా వినిపించిన పేరు.

3లో



## ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా రోహిన్ రెడ్డి!



రేవంత్ రెడ్డి సన్నిహిత నేతకు ఈసారి ఛాన్స్

దానం నాగేందర్ కు ఎమ్మెల్సీ పదవి.. ఆపై మంత్రి పదవి

ఉప ఎన్నికల్లో గెలుపు బాధ్యతలు

# తెలంగాణలో సామాజిక సమరం!

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దొర తనం

బహుజన వర్గాల అవకాశాలను ఆక్రమించిన సామాజిక ప్రతినిధిగా కేసీఆర్

తెలంగాణ సమాజంలోకి బలమైన సంకేతాలు

రేవంత్ పక్కా వ్యూహం




తెలంగాణలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తారా స్థాయికి చేరింది. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా.. తీవ్రమైన సామాజిక సమీకరణల పోరుగా రూపాంతరం చెందుతోంది. కెసిఆర్ కుటుంబం పై కేవలం అవినీతి, భూ దోపిడీ అనే కోణంలోనే కాకుండా.. తెలంగాణలో దశాబ్దాల పాటు సాగిన గడీల పాలన, దొరల అరాచకాలు అనే సామాజిక భయాన్ని ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఇటీవల కెసిఆర్ కుటుంబ ఆస్తుల విషయంలో రగడ మొదలైంది. ఈ క్రమంలో షాద్నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆపై ఆయనపై అనేక రకాల విమర్శలు వచ్చాయి. దానిని తిప్పి కొట్టే క్రమంలో

- మిగతా 2వ పేజీలో



## రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

2లో



## యూపీఐ ఛార్జీలు వద్దు..

కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి

యూపీఐ చెల్లింపులపై ఛార్జీల నుంచి మినహాయింపు కోరిన రిటైలర్లు

అతి తక్కువ లాభాలతో వ్యాపారం చేస్తున్నామని ఆవేదన

0.4 శాతం ఎండీఆర్ విధిస్తే వ్యాపార మనుగడకే ప్రమాదమని హెచ్చరిక

# సభలో సమరం.. బయటా సవాళ్లు..

## తెలంగాణలో మళ్లీ రాజకీయ వేడి

అసెంబ్లీ వేదికగా రగడ.. ప్రజాక్షేత్రంలోకి చేరిన కాంగ్రెస్--బీఆర్ఎస్ పోరు

కాంగ్రెస్--బీఆర్ఎస్ మధ్య పెరిగిన ఘర్షణ

తెలంగాణలో మళ్లీ పొలిటికల్ వార్.. అసెంబ్లీ నుంచి ప్రజాక్షేత్రం వరకు...

సస్పెన్షన్లు, నిరసనలు, భూవివాదాలతో వేడెక్కిన రాజకీయం

ప్రభుత్వం వర్సెస్ ప్రతిపక్షం.. ప్రజా సమస్యలపై ఎవరి వాదన?




**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరు అసెంబ్లీ గోడలు దాటి బయటకు వస్తోంది. అసెంబ్లీలో నిరసనలు, సభ్యుల సస్పెన్షన్లు, భూవివాదాలు, ప్రభుత్వ విధానాలపై విమర్శలు.. ఇలా వరుస పరిణామాలతో రాష్ట్ర రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనలు తీవ్ర స్థాయికి చేరడంతో 21 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మిగిలిన వర్షాకాల సమావేశాల నుంచి సస్పెండ్ చేశారు.

**సభలో నిరసనలు.. బయట రాజకీయ పోరాటం**

బీఆర్ఎస్ మాత్రం తమ గొంతును ప్రభుత్వం అణచివేస్తోందని ఆరోపిస్తోంది. సస్పెన్షన్లను నిరసిస్తూ పార్టీ నేతలు ప్రభుత్వంపై విమర్శలు కొనసాగించారు. మరోవైపు సభలో నిబంధనలను

- మిగతా 2వ పేజీలో




## యూట్యూబర్ నందన కేసు..

3లో

యూకే ఉద్యోగాల పేరుతో భారీ వసూళ్లు.. ప్రజావాణిని ఆశ్రయించిన బాధితులు

వర్క్ వీసాల పేరుతో భారీ మొత్తాలు తీసుకున్నారని బాధితుల ఆరోపణ

రూ.25 లక్షల నుంచి రూ.95 లక్షల వరకు చెల్లించినట్లు బాధితుల ఆరోపణ

నకిలీ డాక్యుమెంట్ల వ్యవహారంతో యూకేలో చర్యలు ఎదురయ్యాయని ఫిర్యాదు

నందన, మధుకర్‌పై ప్రజావాణిలో బాధితుల వినతి.. దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి

డీజీపీ, ఈడీ దృష్టికి అంశాన్ని తీసుకెళ్లి దర్యాప్తుకు సహకరిస్తామన్న అధికారులు




## తెలంగాణలో 'భూ' రాజకీయం..

### 22-A నుంచి ఎర్రవల్లి వరకు..!

భూ వివాదాలకు ఎప్పుడు తెరపడేను?.. 22-A బాధితులకు పరిష్కారం ఎప్పుడో?

నిషేధిత జాబితాపై రగిలిన రగడ.. కేటీఆర్ జ్యుడీషియల్ విచారణ డిమాండ్

ఎర్రవల్లి భూములపై విచారణ..
రేవంత్ నిర్ణయంతో మరింత వేడెక్కిన రాజకీయం

అసెంబ్లీలో రేవంత్ కీలక ప్రకటనలు.. కేసీఆర్ కుటుంబ భూములపైనా విచారణ

వేలాది మంది భూ యజమానులకు ఎప్పుడు పరిష్కారం?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ రాజకీయాల్లో భూముల వ్యవహారం మరోసారి కేంద్రబిందువుగా మారింది.



## ఒక లేఖ.. ఓ ఫోన్.. సీసీ కెమెరా!

ఆత్మహత్య అనుకున్నారు కానీ, బయటపడిన భయంకరమైన హత్య రహస్యం

3లో

గోదావరిఖనిలో ఆత్మహత్యలా కనిపించిన మరణం.. లేఖ వెనుక అసలు కథ బయటపడింది!

ప్రేమ పేరుతో దగ్గరైన లెక్చరర్‌పై యువతి హత్య కేసు

గడ్డి మందు తాగించి.. ఆత్మహత్యగా నమ్మించే ప్రయత్నం చేశాడని పోలీసుల వెల్లడి

సీసీ కెమెరాలు, కాల్ డేటాతో బయటపడిన అసలు విషయం

## ఏపీలో కరువు కాటు.. అమరావతి దూకుడు..

చంద్రబాబు ప్రభుత్వానికి డబుల్ టెస్ట్!

వర్షాభావంతో వ్యవసాయంపై ఆందోళన.. 513 మండలాల్లో కరువు ఛాయలు

అక్టోబర్ 1 నాటికి కరువు మండలాలపై స్పష్టతకు ప్రభుత్వం కసరత్తు

మరోవైపు రాజధాని నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తున్న ప్రభుత్వం

2లో

## నగర శివార్లకు తరలించకుండా..

ఖరీదైన ప్రాంతాల్లోనే పేదలకు సొంత గూడు

రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

పేదలకు నగరంలోనే ఇళ్లు..
నిర్మాణం మొదలైన ఎల్3 ఇళ్లకు ప్రత్యేక అనుమతులు

బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు నిధులు విడుదల

నిర్మాణం ప్రారంభించని అనర్హుల కేటాయింపులు రద్దు


## రైతులకు నీళ్లివ్వమంటే

# అరెస్టులా?

ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన రైతులను, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాల్సింది పోయి, బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, వందలాది మంది రైతులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ అరెస్టులకు పాల్పడుతున్నారని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస మనస్తత్వానికి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు. జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకోవడానికి ప్రాజెక్టు గేట్లు ఎత్తేందుకు ప్రయత్నించిన రైతులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతులు ప్రాజెక్టు వద్దకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి, భారీగా పోలీసులను మోహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలను, రైతులను వెంటనే విడుదల చేసి, జూరాల ఆయకట్టుకు తక్షణమే సాగునీరు అందించాలని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఏపీలో కరువు కాటు.. అమరావతి దూకుడు..

అమరావతి, సెప్టెంబర్ 21: ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం రాజకీయ చర్చను రెండు ప్రధాన అంశాలు ప్రభావితం చేస్తున్నాయి. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయంపై ఆందోళన పెరుగుతుండగా.. మరోవైపు అమరావతి నిర్మాణాన్ని ప్రభుత్వం వేగంగా ముందుకు తీసుకెళ్తోంది. దీంతో చంద్రబాబు ప్రభుత్వానికి అభివృద్ధి, రాజధాని నిర్మాణంతో పాటు రైతాంగ సమస్యలు కూడా కీలక సవాలుగా మారాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన పరిస్థితి నెలకొంది.



**513 మండలాల్లో కరువు ఛాయలు**

వర్షాభావ పరిస్థితులపై సెప్టెంబర్ 20న ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలో అధికారులు ఇచ్చిన ప్రాథమిక అంచనా ప్రకారం.. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 513 మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో 268 మండలాల్లో తీవ్ర, 245 మండలాల్లో మోస్తరు పరిస్థితులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వర్షపాతం, సాగు విస్తీర్ణం, భూగర్భ జలాలు, నేలలో తేమ, ఉపగ్రహ సమాచారం, జలాశయాల్లో నీటి నిల్వలను పరిగణనలోకి తీసుకుని ఈ అంచనా రూపొందించినట్లు ప్రభుత్వం తెలిపింది. కరువు ప్రభావిత మండలాలను అక్టోబర్ 1లోగా ప్రకటించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో రైతులకు అందించాల్సిన సహాయంపై కూడా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది.

**50.7 శాతం వర్షపాతం లోటు**

ఈ ఏడాది ఖరీఫ్ సాగుపై వర్షాభావ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. సెప్టెంబర్ 21న జరిగిన సమీక్షలో రాష్ట్రంలో సాధారణం కంటే 50.7 శాతం వర్షపాతం తక్కువగా నమోదైనట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఖరీఫ్ సాగు లక్ష్యం 30.84 లక్షల హెక్టార్లు కాగా.. ఇప్పటివరకు దాదాపు 79 శాతం విస్తీర్ణంలోనే సాగు జరిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. ముఖ్యంగా కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్నట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పంటల పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

**జగన్ వాదన వేరు!**


కరువు పరిస్థితులపై మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ అంచనాల కంటే భిన్నమైన గణాంకాలను వెల్లడించారు. సెప్టెంబర్ 16 వరకు ఖరీఫ్‌లో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని 688 మండలాల్లో 628 మండలాలు కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, అందులో 332 మండలాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందని ఆయన తెలిపారు. రైతులను ఆదుకునేందుకు తక్షణమే పరిహారం ప్రకటించాలని, రుణాల రీషెడ్యూల్ చేయడంతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని జగన్ డిమాండ్ చేశారు. అయితే ప్రభుత్వం చెబుతున్న మండలాల సంఖ్య, ప్రతిపక్షం వెల్లడిస్తున్న గణాంకాల్లో వ్యత్యాసం ఉండటంతో కరువు అంచనాలపై రాజకీయ చర్చ కొనసాగుతోంది.

**అమరావతిపై అదే వేగం**

ఒకవైపు కరువు పరిస్థితులపై సమీక్షలు కొనసాగుతుండగానే.. మరోవైపు అమరావతి నిర్మాణ పనులను ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. రాజధాని ప్రాంతంలో మౌలిక వసతులు, ప్రభుత్వ భవనాలు, ప్రజలకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటుపై దృష్టి పెట్టింది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో 'అమరావతి సంగమం' నిర్మాణానికి సుమారు రూ.759.79 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ స్టేట్ పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ తదితర నిర్మాణాలు ఉన్నాయి.

# నగర శివార్లకు తరలించకుండా..

హైదరాబాద్, సెప్టెంబర్ 21: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల అర్హతపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరిశీలనలో అనర్హులుగా తేలినప్పటికీ ఇప్పటికే ఇంటి నిర్మాణం ప్రారంభించిన ఎల్3 కేటగిరీ లబ్ధిదారులకు వెసులుబాటు కల్పించనున్నట్లు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. మరోవైపు మంజూరు లభించినా నిర్మాణ పనులు చేపట్టని అనర్హుల కేటాయింపులను తొలగించి, వారి స్థానంలో అర్హత ఉన్న వారికి అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రకటన సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గంలో జరిగిన ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన కార్యక్రమంలో వెలువడింది. మల్కం చెరువు వెనుక ఉన్న 2.85 ఎకరాల స్థలంలో నిర్మించనున్న గృహ సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన పలువురు లబ్ధిదారులకు గృహ కేటాయింపు పత్రాలను అందించారు. ఇప్పటికే నిర్మాణం చేపట్టిన ఎల్3 లబ్ధిదారుల విషయంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తుందని మంత్రి తెలిపారు. నిర్మాణం ప్రారంభమైన ఇళ్లకు ప్రత్యేక అనుమతులు ఇవ్వడంతో పాటు, బేస్‌మెంట్ వరకు పనులు పూర్తయిన వారికి ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే కేవలం మంజూరు పత్రాలు పొందినంత మాత్రాన అర్హత లేని వారికి కేటాయింపులు కొనసాగించబోమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పార్టీలు, రాజకీయ అనుబంధాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని పొంగులేటి తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి, అర్హతలను ప్రాతిపదికగా చేసుకుని లబ్ధిదారులను ఎంపిక



చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేద కుటుంబాలందరికీ ఇళ్లు అందే వరకు పథకం వివిధ దశల్లో కొనసాగుతుందని వెల్లడించారు. నగరానికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించడం కంటే, ప్రజలకు అందుబాటులో ఉండే విలువైన ప్రాంతాల్లోనే పేదలకు గృహ వసతి కల్పించడమే తమ ప్రభుత్వ విధానమని మంత్రి చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరానికి దూరంగా నివాసయోగ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం జరిగిందని విమర్శించారు. తమ ప్రభుత్వం మాత్రం పేద కుటుంబాలను నగర జీవనానికి దూరం చేయకుండా గృహ సదుపాయం కల్పిస్తోందన్నారు. రాయదుర్గం ప్రాజెక్టును ప్రారంభించిన సందర్భంగా నగరంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని మంత్రి వెల్లడించారు. వచ్చే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జఖ=జు పరిధిలో ప్రతి నియోజకవర్గానికి లక్ష్యంగా ఇళ్ల నిర్మాణాన్ని చేపడతామని పేర్కొన్నారు. ఇలా ఒకవైపు కొత్తగా అర్హులైన వారికి ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా.. మరోవైపు నిర్మాణం మొదలుపెట్టిన లబ్ధిదారులకు అవకాశం కల్పిస్తూ, నిర్మాణమే ప్రారంభించని అనర్హుల కేటాయింపులను రద్దు చేయనున్నట్లు మంత్రి చేసిన ప్రకటన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కీలక పరిణామంగా నిలిచింది.

# సభలో సమరం.. బయటా సవాళ్లు..

ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అధికార పక్షం స్పష్టం చేస్తోంది. ఈ పరిణామాల మధ్యే భూముల అంశం మరో పెద్ద రాజకీయ అస్త్రంగా మారింది.

**22-Aపై ఇరుపక్షాల భిన్న వాదనలు**

22-A భూముల అంశంలో ప్రభుత్వం గత పాలనలోని విధానాలు, ధరణి రికార్డులు, అధికారుల వ్యవహారశైలిని ప్రస్తావిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం సమస్య పరిష్కారానికి కొత్త విధానాలు తీసుకొస్తామని చెబుతోంది. బీఆర్ఎస్ మాత్రం ప్రైవేట్ భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లడానికి ప్రస్తుత ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆరోపిస్తోంది. కేటీఆర్ ఈ అంశంపై న్యాయ విచారణ కోరుతున్నారు.

**కేటీఆర్ కొత్త టార్గెట్**

ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాల దశకు చేరుతున్న నేపథ్యంలో.. ఎన్నికల హామీల అమలు, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు వంటి అంశాలను బీఆర్ఎస్ పదేపదే ప్రస్తావిస్తోంది. ఇటీవల కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై హామీల అమలుకు సంబంధించి విమర్శలు చేశారు. ఇవి ఆయన చేసిన రాజకీయ ఆరోపణలుగా చూడాలి.

**రాజకీయ సమీకరణాలు కూడా మారుతున్నాయా?**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా.. బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్ష పాత్రలో ఉంది. ఇదే సమయంలో బీజేపీ కూడా రాష్ట్ర రాజకీయాల్లో తన స్థానం బలోపేతం చేసుకునే ప్రయత్నం చేస్తోంది. కేటీఆర్ ఇటీవల బీజేపీతో పొత్తు లేదని స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చాయి. అంటే తెలంగాణ రాజకీయాల్లో పోరు కేవలం కాంగ్రెస్--బీఆర్ఎస్ మధ్యే కాకుండా.. బీజేపీ పాత్ర కూడా చర్చకు వస్తోంది.

**అసలు పోరాటం ఎటు?**

భూములు, సంక్షేమం, ఉద్యోగాలు, నీటి సమస్యలు, అసెంబ్లీ వ్యవహారాలు.. ప్రతి అంశం ఇప్పుడు రాజకీయ వేదికగా మారుతోంది. అధికార పక్షం తన పాలనా నిర్ణయాలను సమర్థించుకుంటుండగా.. ప్రతిపక్షం ప్రజా సమస్యలను ముందుకు తెస్తోంది. రాబోయే రోజుల్లో ఈ రాజకీయ పోరాటం ఏ అంశం చుట్టూ కేంద్రీకృతమవుతుందనేది తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

## యూపీఐ ఛార్జీలు వద్దు.. కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి

యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదిత మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) లేదా ఇతర అదనపు ఛార్జీల నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్ఏ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇప్పటికే అత్యల్ప లాభాలతో వ్యాపారాలు నిర్వహిస్తున్నామని, ఈ అదనపు భారం తమ మనుగడను దెబ్బతీస్తుందని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏఐఎంఆర్ఏ లేఖ రాసింది. దేశవ్యాప్తంగా 1.50 లక్షల మందికి పైగా చిన్న, మధ్య తరహా మొబైల్, ఎలక్ట్రానిక్స్ రిటైలర్లకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు అసోసియేషన్ తెలిపింది. తాము కేవలం 0.75% నుంచి 1.5% నికర లాభాలతో వ్యాపారాలు సాగిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో యూపీఐ లావాదేవీలపై 0.4% ఎండీఆర్ విధిస్తే అది నేరుగా తమ లాభాలను హరిస్తుందని పేర్కొంది. ఉదాహరణకు, నెలకు రూ. 10 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు యూపీఐ లావాదేవీలు జరిపే రిటైలర్‌పై ప్రతి నెలా రూ.4,000 నుంచి రూ. 16,000 వరకు అదనపు ఆర్థిక భారం పడుతుందని వివరించింది. విక్రయాలు పడిపోవడం, నిర్వహణ ఖర్చులు పెరగడంతో మొబైల్ రిటైల్ రంగం ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో ఉందని అసోసియేషన్ తెలిపింది. దీనికి తోడు స్మార్ట్‌ఫోన్ల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని, 2025లో రూ. 10,000కు లభించిన ఎంట్రీ-లెవల్ స్మార్ట్‌ఫోన్ ధర ప్రస్తుతం రూ. 17,000కు చేరిందని, 2026 డిసెంబర్ నాటికి ఇది రూ. 20,000కు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో చిన్న, మధ్య తరహా రిటైలర్లకు యూపీఐ

# తెలంగాణలో సామాజిక సమరం!

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే శంకర్ వెలమ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుంటూ చేసిన హెచ్చరికలు కొత్త రాజకీయానికి తెరతీసాయి.

**పోరాటానికి మంచి నేపథ్యం..**

దశాబ్దాల తెలంగాణ చరిత్రను పరిశీలిస్తే బడుగు బలహీన వర్గాలు గడీల ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటాలకు సుదీర్ఘమైన నేపథ్యం ఉంది. తెలంగాణ ఉద్యమం ద్వారా ఆ సామాజిక వర్గ అసంతృప్తి తాత్కాలికంగా పక్కకు వెళ్లినప్పటికీ.. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన లో నిర్ణయాధికారాలన్నీ ఒకే కుటుంబం, నిర్దిష్ట సామాజిక వర్గం చేతుల్లోనే కేంద్రీకృతమయ్యాయి అనే భావన బిసి, దళిత వర్గాల్లో బలంగా నాటుకు పోయింది. ఇప్పుడు ఇదే చారిత్రక అసంతృప్తిని ఆసరాగా చేసుకుని.. కెసిఆర్ కుటుంబాన్ని కేవలం ఒక రాజకీయ శత్రువు గానే కాక.. బహుజన వర్గాల అవకాశాలను ఆక్రమించిన సామాజిక ప్రతినిధిగా చిత్రీకరించేందుకు రేవంత్ పక్కా ప్రణాళికతో వ్యవహరిస్తున్నారు.

**రాజకీయ క్రీడ..**

ఒక్కమాటలో చెప్పాలంటే తెలంగాణలో ఒక రాజకీయ క్రీడ ఆడుతున్నారు సీఎం రేవంత్. తెలంగాణ ప్రజలకు ఒక వ్యూహాత్మక సంకేతాలను పంపుతున్నారు. కెసిఆర్ కుటుంబం వద్ద ఉన్న ఆస్తులు, వారి సామాజిక వర్గం ఎంత ఉందో.. వారు అనుభవిస్తున్న పదవులు ఎన్ని అనే అంశాలపై పరోక్షంగా, ప్రత్యక్షంగా సభల్లోనూ.. సభల వెలుపల ప్రస్తావించడం ద్వారా ప్రజల్లో ఆలోచన రేకెత్తించే ప్రయత్నం చేస్తున్నారు. వెలమల దొరల పాలనలో నష్టపోయిన బహుజన బిడ్డలకు అధికారాన్ని అందించామనే వ్యతిరేకతను బలోపేతం చేయడం ద్వారా.. గులాబీ పార్టీని ఆత్మరక్షణలో పడేయడమే రేవంత్ రెడ్డి మార్కు రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది.

**ఆ అంతర్యంతో..**

షాద్నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ ఒక అడుగు ముందుకు వేసి.. కెసిఆర్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. కెసిఆర్ చావు డబ్బు కొడతాం అంటూ వ్యాఖ్యలు చేశారు. వెలమ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసుకొని పౌరుషంగా మాట్లాడారు. అయితే ఇక్కడే ఒక ఎత్తుగడ ఉంది. దానిని హైలెట్ చేస్తూ గులాబీ పార్టీ కౌంటర్ దాడి చేస్తే దానిని దొరలు, బహుజనుల మధ్య ఘర్షణగా చిత్రీకరించే అంతర్యం దాగి ఉందనేది విశ్లేషకుల మాట. వెలమ ఆధిపత్యాన్ని సవాల్ చేయడం వెనుక.. దిగువ వర్గాల బలం పొందాలన్నది ఆలోచన. గులాబీ పార్టీ తన పది సంవత్సరాల పాలనలో అభివృద్ధిని చూసి పుంజుకోవాలని చూస్తుంటే.. కాంగ్రెస్ సర్కార్ మాత్రం కెసిఆర్ కుటుంబాన్ని పొలిటికల్ గా మాత్రమే కాకుండా.. సోషియో పొలిటికల్ గా కార్నర్ చేసేందుకు సిద్ధమయింది. చూడాలి ఈ ప్రయత్నం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో.

# బేగంపేటలో భారీ చోరీ.. 81 తులాల బంగారం, నగదు అపహరణ

**81 తులాల బంగారం, రూ.14.75 లక్షల నగదు అపహరణ**

**ఇంట్లో పనిచేసే సిబ్బందిపైనే అనుమానం**

**ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు**

హైదరాబాద్‌లోని బేగంపేటలో భారీ చోరీ చోటుచేసుకుంది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమానగర్‌లో నివసిస్తున్న శ్రీనాథ్ నాయుడు అనే వ్యక్తి ఇంట్లో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, నగదు అపహరణకు గురయ్యాయి. ఇంట్లో భద్రపరిచిన 81 తులాల బంగారం, రూ.14.75 లక్షల నగదు కనిపించకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే, శ్రీనాథ్ నాయుడు



కుటుంబ సభ్యులు తమ ఇంట్లోని అల్మారాలో దాచిన నగదు, నగలు మాయమైనట్లు ఆలస్యంగా గుర్తించారు. వెంటనే పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తమ ఇంట్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పోలీసులకు అందజేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీనాథ్ నాయుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా ముగ్గురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ చోరీకి పాల్పడింది వారేనా లేక ఇతర వ్యక్తుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

# ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా రోహిన్ రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో మరో ఉప ఎన్నిక జరగనుంది. ఖైరతాబాద్ నియోజకవర్గానికి బైపోల్ అనివార్యంగా మారింది. దానం నాగేందర్ పై అనర్హత వేటు పడటంతో అక్కడ ఎన్నిక జరగనుంది. అయితే అన్నింటికీ మించి ఈసారి దానం నాగేందర్ కు అక్కడ టిక్కెట్ ఇస్తారా? లేకుంటే మరొకరికి అవకాశం ఇస్తారా అనేది హాట్ టాపిక్ అవుతోంది. 2004లో టిడిపి నుంచి గెలిచిన వెంటనే రాజీనామా చేశారు దానం నాగేందర్. వెంటనే తిరిగి కాంగ్రెస్ లో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు కూడా పార్టీ మారిన నేపథ్యంలో ప్రజల నుంచి ఆదరణ ఉండకపోవచ్చు అనేది ఒక అంచనా. అందుకే దానం నాగేందర్ విషయంలో రేవంత్ రెడ్డి వేరే ఆలోచనతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.

**గత ఎన్నికల్లో పీజేఆర్ కుమార్తె పోటీ..**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఈ జనార్ధన్ రెడ్డి కుమార్తె విజయ రెడ్డి పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచారు. అప్పట్లో ఈ స్థానం నుంచి రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పోటీ చేస్తారని భావించారు. కానీ చివరి నిమిషంలో విజయ రెడ్డి తెరపైకి వచ్చారు. రోహిన్ రెడ్డి అంబర్ పేట నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఇప్పుడు ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ ను తప్పించి రోహిన్ రెడ్డికి అవకాశం ఇస్తారని ప్రచారం నడుస్తోంది. దీనికి బదులుగా దానం నాగేందర్ కు త్వరలో ఖాళీ కాబోతున్న ఎమ్మెల్సీ స్థానాలలో అవకాశం కల్పించి.. మంత్రి పదవి కట్టబెడతారని టాక్ నడుస్తోంది. అలాగే ఖైరతాబాద్ గెలుపు బాధ్యతలను దానం నాగేందర్ కు అప్పగిస్తారని తెలుస్తోంది.



**సుదీర్ఘకాలం కాంగ్రెస్ లో..**

హైదరాబాద్ నారాయణగూడ ప్రాంతానికి చెందిన రోహిన్ రెడ్డి గత 23 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో సేవలు అందిస్తూ వస్తున్నారు. ఎన్ ఎస్ యు ఐ నుంచి తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టారు. చాలా రోజులుగా రేవంత్ రెడ్డి తో మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. రేవంత్ రెడ్డికి ఉన్న అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా ముద్రపడ్డారు. రేవంత్ ఎక్కడికి వెళ్ళినా ఆయన వెంట కనిపిస్తూ ఉంటారు. ఎప్పటికీ తాను రేవంత్ అన్న తోనే ఉంటాను అంటూ సన్నిహితుల వద్ద చెబుతుంటారు. ఈ అనుబంధం నేపథ్యంలోనే రోహిన్ రెడ్డికి ఈసారి ఖైరతాబాద్ లో అవకాశం దక్కడం ఖాయమన్న టాక్ నడుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.



# డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం..

**జపోరిఝియాపై భీకర దాడులు**

**రష్యాపై 1,000కి పైగా డ్రోన్లతో దాడి చేసిన ఉక్రెయిన్**

**జపోరిఝియా నగరంపై ప్రతీకార దాడులు ప్రారంభించిన రష్యా**

**నివాస భవనాలపై దాడులు జరుగుతున్నాయన్న జెలెన్స్కీ**

రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్ఠకు చేరాయి. ఆదివారం నాడు రష్యా భూభాగంపై ఉక్రెయిన్ వెయ్యికి పైగా డ్రోన్లతో భారీ దాడికి పాల్పడటంతో, మాస్కో ప్రతీకార చర్యలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన జపోరిఝియాను లక్ష్యంగా చేసుకుని రష్యా బలగాలు విరుచుకుపడుతున్నాయి. జపోరిఝియాలోని షాపింగ్ మాల్స్, నివాస సముదాయాలపై రష్యా దాడులు చేస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ దాడుల్లో పలువురు పౌరులు గాయపడినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, రష్యాలోని చమురు శుద్ధి కర్మాగారాలను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, ఇది మాస్కో నియంత్రణ కోల్పోయేలా చేసిందని వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు పరస్పర దాడులకు తెగబడుతుండటంతో ప్రస్తుతం కాల్పుల విరమణకు ఉన్న అవకాశాలు క్షీణించాయి. మరోవైపు, ఈ వారం న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం జరగనుంది.

# కాసాని జ్ఞానేశ్వర్ రీఎంట్రీ!



(మొదటి పేజీ తరువాయి)

బీసీ నేతగా మంచి గుర్తింపు సాధించారు. తెలుగుదేశం పార్టీలో ఒక వెలుగు వెలిగారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్గా కూడా వ్యవహరించారు. అటు తరువాత భారత రాష్ట్ర సమితిలో చేరారు. మళ్లీ తెలుగుదేశం గూటికి వచ్చి.. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి గులాబీ గూటికి చేరిపోయారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. గులాబీ పార్టీ తరపున పోటీ చేసి మూడో స్థానానికి పరిమితం అయ్యారు. అప్పటినుంచి రాజకీయాల్లో కనిపించకుండా మానేశారు.

**బీసీల్లో మంచి పట్టు..**

ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ కు బీసీల్లో మంచి పట్టు ఉంది. అయితే అనుకున్న స్థాయిలో ఆయన నిర్ణయాలు తీసుకోలేకపోయారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు చంద్రబాబుకు దగ్గరయ్యారు. దీంతో చంద్రబాబు తెలంగాణలో టిడిపి బలోపేతం చేసే బాధ్యతలు కాసాని జ్ఞానేశ్వర్ కు అప్పగించారు. దీంతో అక్కడ టిడిపి కార్యక్రమాలు ఊపందుకున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మంచి నేతలను బరిలో దించేందుకు కాసాని జ్ఞానేశ్వర్ అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఇంతలో ఏపీలో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు అరెస్టయ్యారు. 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఆ సమయంలో తెలంగాణ ఎన్నికలు వచ్చాయి. అయితే ఆ ఎన్నికల్లో పోటీ చేయకూడదని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయాన్ని విభేదిస్తూ కాసాని జ్ఞానేశ్వర్ టిడిపికి రాజీనామా చేశారు. కెసిఆర్ పిలుపుతో గులాబీ పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం గులాబీ పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం లేదు. అదే సమయంలో ముదిరాజ్ సామాజిక కార్యక్రమాల్లో కూడా అంతగా యాక్టివ్ గా లేరు.

**కుమారుడికి ఛాన్స్ ఇస్తేనే..**

అయితే తాజాగా ఆయన పొలిటికల్ ఎంట్రీ ఇస్తారన్న ప్రచారం నడుస్తోంది. ఆయన కోసం వివిధ రాజకీయ పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే తన కుమారుడు కాసాని వీరేష్ ను పొలిటికల్ గా యాక్టివ్ చేయాలని భావిస్తున్నారు జ్ఞానేశ్వర్. రాజకీయంగా ఏ పార్టీ అవకాశాలు ఇస్తే ఆ పార్టీ తరపున పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి వీరేశ్ గత ఎన్నికల్లోనే పరిగి నుంచి పోటీ చేస్తారని ప్రచారం నడిచింది. కానీ సమీకరణలో భాగంగా ఆయనకు అవకాశం దక్కలేదు. అయితే ఇప్పుడు హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన కుమారుడికి గులాబీ పార్టీ అవకాశం ఇస్తే పనిచేసేందుకు రెడీగా ఉన్నారు కాసాని జ్ఞానేశ్వర్. కానీ గులాబీ పార్టీ మదిలో ఏముందో మాత్రం తెలీదు. చూడాలి చివరకు ఏం జరుగుతుందో.

# తెలంగాణలో ‘భూ’ రాజకీయం..

22-A నిషేధిత జాబితాలో ఉన్న భూములపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండగా.. ఈ అంశం నేరుగా మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ భూముల వరకూ వెళ్లింది. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనలు, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న ఆరోపణలతో రాష్ట్ర రాజకీయాల్లో భూ అంశం మరింత వేడెక్కింది.

**22-A అసలు సమస్యేంటి?**

రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22–ఏ కింద కొన్ని రకాల భూములను రిజిస్ట్రేషన్‌కు నిషేధిత జాబితాలో ఉంచుతారు. అయితే ఈ జాబితాలో ప్రైవేట్ పట్టా భూములు కూడా చేరడంతో అనేక మంది యజమానులు తమ ఆస్తులను విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్ చేయించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నది ప్రధాన వివాదం. అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా 22–ఏ పరిధిలో దాదాపు 98 లక్షల ఎకరాలు ఉన్నాయని, అందులో ప్రైవేట్ పట్టా భూముల అంశం సుమారు 3.73 లక్షల ఎకరాలకు సంబంధించినదని ప్రభుత్వం పేర్కొంది. గతంతో పోలిస్తే నిషేధిత జాబితాలో ఉన్న ప్రైవేట్ పట్టా భూముల విస్తీర్ణం తగ్గిందని సీఎం తెలిపారు.

**కేటీఆర్ డిమాండ్ ఏమిటి?**

22-A వ్యవహారంపై న్యాయ విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాలో ప్రైవేట్ భూములు చేరడం, రికార్డుల నిర్వహణలో పారదర్శకత వంటి అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని బీఆర్‌ఎస్ కోరుతోంది. ఇక రేవంత్‌రెడ్డి మాత్రం సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వివిధ రకాల భూ సమస్యలకు ప్రత్యేక విధానాలు తీసుకొస్తామని తెలిపారు.

**ఎర్రవల్లి ఎపిసోడ్ ఎంట్రీ**

ఇక్కడే కథ మరో మలుపు తీసుకుంది. మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని భూములపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. సుమారు 700 ఎకరాల భూముల హక్కులు, అందులో ప్రభుత్వ భూమి ఎంత ఉందన్న అంశాన్ని అధికారులు పరిశీలించాలని సీఎం ఆదేశించారు. 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని సూచించారు. దీంతో 22–ఏ సమస్య కేవలం రిజిస్ట్రేషన్ కార్యాలయాలకే పరిమితమైన అంశంగా కాకుండా.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ మధ్య పెద్ద రాజకీయ పోరుగా మారింది.

**ముందున్న అసలు ప్రశ్న**

భూముల రికార్డుల్లో తప్పులు జరిగాయా? జరిగితే బాధ్యత ఎవరిది? నిషేధిత జాబితాలో ఉన్న నిజమైన ప్రైవేట్ భూములకు ఎప్పుడు విముక్తి లభిస్తుంది? గత ప్రభుత్వ నిర్ణయాలకు, ప్రస్తుత అధికారుల చర్యలకు మధ్య బాధ్యత ఎలా నిర్ణయిస్తారు? ఇవే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రశ్నలుగా మారాయి. ఒకవైపు ప్రభుత్వం పరిష్కారం కోసం కమిటీలు, కొత్త విధానాలను ప్రకటిస్తుండగా.. మరోవైపు బీఆర్‌ఎస్ న్యాయ విచారణను కోరుతోంది. దీంతో 22–ఏ వివాదం రాబోయే రోజుల్లోనూ తెలంగాణ రాజకీయాల్లో కీలక అంశంగా కొనసాగే అవకాశం ఉంది.

# ఒక లేఖ.. ఓ ఫోన్.. సీసీ కెమెరా!

**గోదావరిఖని, సెప్టెంబర్ 21:** ఓ యువతి అనుమానాస్పద మరణం.. ఘటనా స్థలంలో లభించిన లేఖ.. మరో వ్యక్తిపై వచ్చిన ఆరోపణలు.. మొదట చూస్తే ఇది ఆత్మహత్యగానే అనిపించింది. కానీ, పోలీసులు ఒక్కో ఆధారాన్ని కలుపుకుంటూ వెళ్లడంతో కథ పూర్తిగా మారిపోయింది. ఆ లేఖ వెనుక మరొకరి హస్తం ఉందని, యువతి మరణం వెనుక పక్కా కుట్ర ఉందని దర్యాప్తులో తేలినట్లు పోలీసులు వెల్లడించారు. చివరకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఓ కాంట్రాక్ట్ లెక్చరర్‌నే ప్రధాన నిందితుడిగా గుర్తించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో సంచలనం సృష్టించిన తాండ్ర అక్షితరాణి(20) మృతి కేసులో ఈ కీలక విషయాలను పోలీసులు బయటపెట్టారు. ఆదివారం మీడియా సమావేశంలో పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి కేసు దర్యాప్తు వివరాలను వెల్లడించారు. పోలీసుల ప్రకారం.. అక్షితరాణిది ఆత్మహత్య కాదు.. హత్య.

**అసలేం జరిగిందంటే.. ప్రేమ వ్యవహారం.. అక్కడే మొదలైన కథ**

మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న జెట్టి నవీన్(38)కు అదే కళాశాలలో చదువుతున్న అక్షితరాణితో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ సుల్తానాబాద్ మండలం గర్రెపల్లికి చెందినవారే కావడంతో వారి మధ్య సాన్నిహిత్యం పెరిగినట్లు పోలీసులు తెలిపారు. అయితే నవీన్‌కు అప్పటికే వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యతో విభేదాల కారణంగా అతడు వేరుగా ఉంటున్నాడు. నవీన్, అక్షిత మధ్య ఉన్న సంబంధం గ్రామంలో తెలియడంతో యువతి కుటుంబం గోదావరిఖనికి మారినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**మరో పరిచయం.. అనుమానం మొదలు**

డిప్లొమా పూర్తయ్యాక అక్షిత హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో శిక్షణ కోసం గోదావరిఖనిలోని సింగరేణి గనికి వెళ్లింది. అక్కడ ఆమెకు మెంటార్‌గా ఉన్న ఓవర్‌మెన్ బొమ్మకంటి రవికుమార్‌తో పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ సన్నిహితంగా ఉండటాన్ని నవీన్ అనుమానంతో చూశాడని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా అక్షితకు తెలియకుండా ఆమె ఫోన్‌లో స్పై యాప్ ఏర్పాటు చేసి, ఆమె సంభాషణలను గమనించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. రవికుమార్‌తో అక్షితకు ఉన్న పరిచయంపై నవీన్ తీవ్రంగా స్పందించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

**కాల్ డేటా.. రికార్డింగ్స్.. అసలు ట్విస్ట్**

పోలీసులు నవీన్ ఫోన్ కాల్ డేటా, రికార్డింగ్స్, ఇతర సాంకేతిక ఆధారాలను లోతుగా పరిశీలించారు. ఒక్కో ఆధారం జతకలుస్తుండగా అక్షిత మరణానికి సంబంధించి నవీన్‌పై అనుమానాలు బలపడ్డాయి. చివరకు నవీన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, అక్షితను హత్య చేసినట్లు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఆత్మహత్యగా చిత్రీకరించి, నేరాన్ని రవికుమార్‌పై మోపేందుకు ప్రయత్నించినట్లు విచారణలో వెల్లడైనట్లు చెప్పారు. దీంతో ఈ కేసులో నవీన్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. మరోవైపు అక్షితపై ఆరోపణలు ఎదుర్కొన్న రవికుమార్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక లేఖను ఆధారంగా చేసుకుని మొదలైన దర్యాప్తు.. సీసీ కెమెరాల ఫుటేజీ, ఫోన్ డేటా, ఇతర సాంకేతిక ఆధారాలతో పూర్తిగా మరో మలుపు తిరిగింది. ఆత్మహత్యగా కనిపించిన అక్షితరాణి మరణం వెనుక హత్య కోణాన్ని పోలీసులు వెలుగులోకి తీసుకురావడంతో గోదావరిఖని కేసులో అసలు ట్విస్ట్ బయటపడింది.

**మొదటి ప్రయత్నం.. ఆరోపణలతో ఫిర్యాదు**

రవికుమార్‌పై చర్యలు తీసుకునేలా చేయాలని నవీన్ ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా అక్షితతో రవికుమార్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ సింగరేణి అధికారులకు ఫిర్యాదు చేయించినట్లు వెల్లడించారు. అయితే అందుకు తగిన ఆధారాలు లభించకపోవడంతో అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. దీంతో మరో మార్గాన్ని ఎంచుకున్నాడని పోలీసులు తెలిపారు.

**కారులోకి పిలుపు.. ఆ తర్వాత ఏం జరిగింది?**

ఈ నెల 12న అక్షితను కలవాలని నవీన్ పిలిచినట్లు పోలీసులు చెప్పారు. ఆమెను తన కారులో ఎక్కించుకుని తీసుకెళ్లిన అనంతరం రవికుమార్ విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. రవికుమార్‌పై కేసు పెట్టాలంటే ఆత్మహత్యాయత్నం చేసినట్లు చూపించాలని అక్షితను నవీన్ నమ్మించాడని, అనంతరం ఆమెతో బలవంతంగా గడ్డి మందు తాగించినట్లు పోలీసులు ఆరోపించారు. ఇక్కడితో ఆగకుండా.. అక్షిత చేతితో తన మరణానికి రవికుమారే కారణమంటూ ఒక లేఖ రాయించినట్లు తెలిపారు. ఆ లేఖను తన ఫోన్‌లో ఫొటో తీసుకున్నాడని చెప్పారు. అక్షిత అపస్మారక స్థితిలోకి వెళ్లే వరకు కారులోనే తిప్పిన నవీన్.. ఆమె పరిస్థితి విషమించిందని భావించిన తర్వాత ఆమె తండ్రికి సమాచారం ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. ‘మీ అమ్మాయి ఆత్మహత్యాయత్నం చేసింది’ అని చెప్పి ఆమెను ఇంటి వద్ద వదిలి వెళ్లినట్లు తెలిపారు. ఆ తర్వాత ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అక్షిత 13న మృతి చెందింది. అక్షిత ఫోన్‌లో లభించిన లేఖ ఆధారంగా పోలీసులు తొలుత రవికుమార్‌పై కేసు నమోదు చేశారు. కానీ దర్యాప్తు ముందుకు సాగుతున్న కొద్దీ కొన్ని విషయాలు అనుమానం కలిగించాయి. అక్షిత ఎవరితో వెళ్లింది? ఆమె చివరిసారిగా ఎవరిని కలిసింది?

# యూట్యూబర నందన కేసు..

హైదరాబాద్, సెప్టెంబర్ 21: యూకేలో ఉద్యోగం.. చేతిలో వర్క్ వీసా.. జీవితంలో మంచి భవిష్యత్ అనే ఆశతో డబ్బులు చెల్లించిన పలువురికి చివరకు నిరాశే మిగిలిందని బాధితులు ఆరోపించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఒక్కొక్కరి నుంచి రూ.25 లక్షల నుంచి ఏకంగా రూ.95 లక్షల వరకు తీసుకున్నారని పేర్కొంటూ యూట్యూబర్ నందన, ఆమె భర్త మధుకర్‌పై సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. యూకేలో ఇప్పటికే స్టూడెంట్ లేదా విజిటర్ వీసాలపై ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని తమను సంప్రదించినట్లు బాధితులు తెలిపారు. వీసా గడువు పూర్తయ్యేలోపు వర్క్ వీసా ఏర్పాటు చేస్తామని, ఉద్యోగ నియామకాలకు తమ కన్సల్టెన్సీకి యూకే ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని నందన, మధుకర్ చెప్పినట్లు వారు వివరించారు. ఈ మాటలను నమ్మిన పలువురు భారీ మొత్తాలను చెల్లించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే పరిస్థితి అనూహ్యంగా మారిందని బాధితులు వాపోయారు. కన్సల్టెన్సీ తరఫున సమర్పించిన పత్రాలు నకిలీవని యూకే అధికారులు గుర్తించడంతో అక్కడి నుంచి చర్యలు ఎదురైనట్లు వారు తెలిపారు. ఉద్యోగం కోసం పెట్టిన డబ్బులు తిరిగి రాకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో తెలంగాణలోని వికారాబాద్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలకు చెందినవారితో పాటు ఆంధ్రప్రదేశ్, గుజరాత్‌కు చెందిన పలువురు ఉన్నారని బాధితులు చెప్పారు. ఒకే విధమైన హామీలతో తమ నుంచి డబ్బులు తీసుకున్నారని ఆరోపిస్తూ, మొత్తం వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపించాలని అధికారులను కోరారు. బాధితులు సోమవారం బేగంపేటలోని జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌కు చేరుకుని తమ ఫిర్యాదును ప్రజావాణి ఇన్‌చార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మికి అందజేశారు. రాష్ట్ర నోడల్ అధికారి విద్యాసాగర్, ఎన్నారై సలహా కమిటీ ఛైర్మన్ డాక్టర్ వినోద్ కుమార్ కూడా బాధితుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర డీజీపీతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఈ విషయాన్ని నివేదించి, అవసరమైన దర్యాప్తు ప్రక్రియకు సహకరిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. దీంతో యూకే ఉద్యోగాల పేరుతో జరిగినట్లు ఆరోపిస్తున్న ఈ వ్యవహారంపై తదుపరి చర్యలు ఎలా ఉండబోతున్నాయన్నది ఆసక్తికరంగా మారింది.

# కోకాపేటలో శ్రీ రాజశ్యామల అమ్మవారి మహా కుంభాభిషేకానికి శుభారంభం!







**వేద మంత్రోచ్చారణల మధ్య అష్టద్రవ్య గణపతి, సుదర్శన, వనదుర్గా హోమాలు**

**ఆశ్లేష బలి పూజ, నవావర్ణ అనుష్ఠానంతో వైభవంగా వైదిక క్రతువులు**

**పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు, ఉత్తర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వారి దివ్య సమక్షంలో జరిగిన వైదిక కార్యక్రమాలు**

గండిపేట(క్రైమ్ మిర్రర్): హైదరాబాద్ కోకాపేట నియోపోలిస్‌లో త్వరలో కొలువుదీరనున్న అష్టభుజి శ్రీ రాజశ్యామల అమ్మవారి దివ్య సన్నిధిలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 2027లో వైభవంగా నిర్వహించనున్న శ్రీ రాజశ్యామల అమ్మవారి మహా కుంభాభిషేక మహోత్సవం నిర్విఘ్నంగా, వైభవోపేతంగా జరగాలని సంకల్పిస్తూ, కోకాపేట నియోపోలిస్‌లోని శ్రీ శారదా పీఠం ప్రాంగణంలో రెండు రోజుల పాటు విశేషమైన హోమ క్రతువులు, వైదిక అనుష్ఠానాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద మంత్రఘోషలు, హోమ జ్వాలలు, పూజా క్రతువులతో పీఠ ప్రాంగణం అంతా ఆధ్యాత్మికత సంతరించుకుంది. ఈ పవిత్ర క్రతువుల్లో భాగంగా మొదటి రోజు ఉదయం అష్టద్రవ్య గణపతి హోమంతో వైదిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. విఘ్నవినాశకుడైన శ్రీ మహాగణపతిని ఆరాధిస్తూ, రాబోయే మహా కుంభాభిషేక మహోత్సవం ఎటువంటి విఘ్నాలు లేకుండా కొనసాగాలని సంకల్పించారు. అనంతరం శ్రీ సుదర్శన హోమం, వనదుర్గా హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోకక్షేమం, శాంతి, సౌభాగ్యం, ధర్మసంరక్షణ, సర్వజనహితం కోసం ఈ విశేష హోమ క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే శాంతి, క్షేమం కోసం ఆశ్లేష బలి పూజను వైదిక సంప్రదాయానుసారం నిర్వహించారు. మంత్రఘోషల మధ్య సాగిన ఈ పవిత్ర పూజా కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక అనుభూతికి లోనుచేసింది. రెండవ రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నవావర్ణ అనుష్ఠానం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. శ్రీ రాజశ్యామల అమ్మవారి ఆరాధనా సంప్రదాయానికి అనుగుణంగా నిర్వహించిన ఈ విశేష అనుష్ఠానం సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్త విధానంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్రవణ్ కుమార్ , జస్టిస్ నంద, జస్టిస్ రామకృష్ణ రెడ్డి , జస్టిస్ మాధవి దేవి , తెలంగాణ ఎండోమెంట్స్ కమిషనర్ హనుమంత్ రావు గారు, ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా ఎన్నికైన మల్లికార్జున గారు పాల్గొని శ్రీ రాజశ్యామల అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అదే విధంగా విశాఖ శ్రీ శారదా పీఠం, నియోపోలిస్ కమిటీ అడ్వైజరీ బోర్డు సభ్యులు గోపాల రెడ్డి , గోవింద్ హరి , వర్కింగ్ కమిటీ సభ్యులు జస్టిస్ బద్రీనాథ్, సురేష్ రెడ్డి, పీఠం ట్రస్ట్ బోర్డు సభ్యులు నాదెండ్ల సుబ్బారావు తదితరులు ఈ పవిత్ర కార్యక్రమానికి హాజరై శ్రీ రాజశ్యామల అమ్మవారిని దర్శించుకున్నారు. జగన్మాత శ్రీ రాజశ్యామల అమ్మవారి దివ్య అనుగ్రహంతో మహా కుంభాభిషేక మహోత్సవం నిర్విఘ్నంగా, వైభవంగా, లోకకల్యాణకరంగా జరగాలని, సర్వలోకాలకు శాంతి, సౌభాగ్యం, సకల శుభాలు కలగాలని ఈ సందర్భంగా పీఠాధిపతులు, వేద పండితులు, భక్తులు ప్రార్థించారు.



## స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2026కు ఎంజిఐటి నుంచి 50 బృందాలు ఎంపిక

గండిపేట(క్రైమ్ మిర్రర్): స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2026కు ఎంపికైన 50 బృందాలకు మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజిఐటి), హైదరాబాద్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపికైన బృందాల్లో 40 సాఫ్ట్‌వేర్ ఎడిషన్, 10 హార్డ్‌వేర్ ఎడిషన్‌కు చెందినవి ఉన్నాయి. విద్యార్థి బృందాలు స్మార్ట్ ఆటోమేషన్, విపత్తు నిర్వహణ, స్మార్ట్ ఎడ్యుకేషన్, స్మార్ట్ వాహనాలు, స్పేస్ టెక్నాలజీ, రవాణా--లాజిస్టిక్స్, మెడ్‌టెక్, బయోటెక్, హెల్త్‌టెక్, వ్యవసాయం--గ్రామీణాభివృద్ధి, బ్లాక్‌చైన్--సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్--డ్రోన్స్ తదితర విభాగాల్లోని సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను రూపొందించారు. ఈ సందర్భంగా ఎంజిఐటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చంద్రమోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. సుధాకర్ రెడ్డి, సిఎస్ఇ విభాగాధిపతి, ఎస్ ఐ హెచ్ కన్వీనర్ ప్రొఫెసర్ టి.వి. రజనీకాంత్ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. వాస్తవ ప్రపంచ సవాళ్లకు సాంకేతిక పరిజ్ఞానంతో వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో విద్యార్థులు ప్రదర్శించిన సృజనాత్మకత, జట్టుకృషి, అంకితభావాన్ని ప్రముఖులు, అధ్యాపకులు అభినందించారు. భవిష్యత్‌లోనూ సాంకేతిక రంగంలో కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

## హైదర్‌షాకోట్‌లో సమస్యలు పరిష్కరించాలని డీసీకి వినతి



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ జీహెచ్‌ఎంసీ 123వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డిని కోరారు. ఈ మేరకు తిరుమల హిల్స్ కాలనీ, విద్యానగర్ ఫేజ్-2, 2బీహెచ్‌కే డబుల్ బెడ్‌రూమ్ హౌస్ సొసైటీల అధ్యక్షులు, కాలనీవాసులు డీసీని కలిసి సమస్యలను వివరించారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, స్పీడ్ బ్రేకర్లు, ఐమాక్స్ లైట్లు, వీధి విద్యుత్ దీపాలకు సంబంధించిన సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ఉత్తర్వు పత్రాలు జారీ అయినప్పటికీ, పనుల్లో జాప్యం జరుగుతోందని డీసీ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీవాసుల సమస్యలపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి వీలైనంత త్వరగా తిరుమల హిల్స్ కాలనీలో నిలిచిపోయిన రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు స్పీడ్ బ్రేకర్లు, ఐమాక్స్ లైట్లు, వీధి దీపాల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హరీష్ గౌడ్, చిట్టిబాబు, రాజు యాదవ్, శ్రీనివాస్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం.. మహాదానం

గండిపేట(క్రైమ్ మిర్రర్): గణేష్ నవరాత్రుల సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎఫ్‌వైఏ గణేష్ మండపం వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రక్తదాతలను అభినందించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు. రక్తదానం చేయడం ద్వారా సమాజానికి విలువైన సేవ అందించినట్లవుతుందని తెలిపారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులకు, రక్తదాతలకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. యువత సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సేవే సమాజానికి బలం.. రక్తదానం ప్రాణదానం అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది.




# శివరాంపల్లిలో యువశక్తి సేవ సమితి సన్మాన మహోత్సవం

**40 ఏళ్ల నాటి స్నేహం-సేవ కి ఘన నీరాజనం**

**గణనాథుడి గీత, గీతాల మధుర, అద్భుత భరతనాట్య విన్యాసాలతో భక్తజనాన్ని మైమరిపించారు**



గండిపేట(క్రైమ్ మిర్రర్): డబ్బుతో ముడిపడిన స్వార్థ సంబంధాలు రాజ్యమేలుతున్న నేటి రోజుల్లో.. కులమతాలకు అతీతంగా, మానవత్వమే పరమావధిగా సాగుతున్న 40 ఏళ్ల నాటి స్నేహబంధం శివరాంపల్లి లో మెరిసిపోతోంది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి 'యువశక్తి సేవా సమితి' ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం కన్నులపండువగా సాగింది. యువశక్తి సేవా సమితి ప్రతినిధులు రాజు యాదవ్, గడ్డి చెదయ్య, సాంబ ఆంజనేయులు,పి లక్ష్మణ్, నరేందర్, కిరణ్ కుమార్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, జి శ్రీనివాస్, శ్రీహరి,రాజేష్, జంగయ్య, శివ యాదవ్, మల్లేష్,పి శివ, వినోద్, విజయ్, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్, సుధాకర్, సన్మానించడం జరిగింది సీనియర్ సభ్యులకు శాలువాలు కప్పి, మమకారంతో జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. బాల్యం నుంచే ఒకే తాటిపై నిలిచి, మట్టి వినాయకుడి విగ్రహాలను స్వయంగా తయారుచేసి ప్రతిష్ఠించడం నుంచి నేటి వరకు అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం వెనుక ఈ సీనియర్ల కష్టం అపారమైనదని నిర్వాహకులు కొనియాడారు. ఎంతటి వ్యయప్రయాసలొచ్చినా భక్తిశ్రద్ధలు, సేవానిరతి వీడకుండా సాగుతున్న ఈ ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. డబ్బు ఉన్న మనుషుల కంటే.. గుండె నిండా మానవత్వం, సేవా భావం ఉన్న మనుషులే సమాజానికి అవసరమని ఈ సందర్భంగా పలువురు వ్యాఖ్యానించారు... అనంతరం ప్రఖ్యాత నర్తకీమణులు కావాలి శ్లోక, రిషిక రెడ్డి తమ అద్భుత భరతనాట్య విన్యాసాలతో భక్తజనాన్ని మైమరిపించారు. ?గణపతి తత్వానికి నృత్య రూపాన్నిస్తూ, గణనాథుడి గీత గీతాల మధుర స్వరాలకు అనుగుణంగా వారు వేసిన అడుగులు విఘ్నేశ్వరుడి సన్నిధిలో దివ్యానుభూతిని పంచాయి. భావ ప్రకటన, అభినయం, అడుగుల లయతో వేదికపై వారు చూపిన ప్రతిభకు భక్తకోటి కరతాళ ధ్వనులతో నివాళులర్పించింది. ?సాంస్కృతిక శోభతో విలసిల్లిన ఈ కార్యక్రమం, భక్తి రస పారవశ్యంలో ముంచెత్తుతూ భక్తులందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ నృత్య నీరాజనం ఆధ్యాత్మిక సంబరానికి మకుటాయమానంగా నిలిచింది.

**సన్నిధానంలో అన్నదానం.. కడుపు నింపే మహా యజ్ఞం**

ప్రతి ఏటా గణనాథుని సన్నిధానంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం తన పూర్వజన్మ సుకృతమని ప్రముఖ వినాయక భక్తుడు గడ్డి సతీష్, వారి కుటుంబ సభ్యులు హర్ష వ్యక్తం చేశారు. "యువశక్తి సేవా సమితి ఆవరణలో భక్తులకు, పేదలకు అన్నదానం చేయడం నాకు ఎంతో గర్వకారణంగా ఉంది. ప్రతి సంవత్సరం ఈ మహత్కార్యంలో భాగస్వామిని కావడం నా అదృష్టం" అని ఆయన పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో యువశక్తి సేవా సమితి సభ్యులు, సీనియర్ నాయకులు, స్థానిక ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# తుక్కుగూడలో నేడు మెగా జాబ్ డ్రైవ్

**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు**

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22న మంగళవారం తుక్కుగూడలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ తదితర కంపెనీల్లో ఉద్యోగ అవకాశాల కోసం మహిళలు, పురుషులు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎంపికైన వారికి పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలతో పాటు బస్సు సౌకర్యం, భోజన వసతి కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**తీసుకురావాల్సిన పత్రాలు....**

అభ్యర్థులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ విద్యార్హత ధ్రువపత్రాలు, బ్యాంక్ ఖాతా పాస్‌బుక్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో పాటు అన్ని పత్రాల ఒక సెట్ జిరాక్స్ కాపీలను ఇంటర్వ్యూకు తీసుకురావాలని సూచించారు. ఉద్యోగం కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థులు ముందుగానే తమ వివరాలను పంపించి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాలకు 9848244119 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఐక్యతఫౌండేషన్.ఓఆర్జీ ద్వారా కూడా వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.






## ఆరాంఘర్ చౌరస్తాలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

గండిపేట(క్రైమ్ మిర్రర్): ఆరాంఘర్ చౌరస్తా వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. సెప్టెంబర్ 19న మధ్యాహ్నం 12:35 గంటల సమయంలో డయల్-100కు సమాచారం అందడంతో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది పీసీ రాజశేఖర్ (11266), పీసీ శివాజీ (6097) అక్కడికి చేరుకుని పరిశీలించగా, సుమారు 55--60 ఏళ్ల వయస్సు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి మృతిచెంది ఉన్నట్లు గుర్తించారు. స్థానికులను విచారించగా, మృతుడు భిక్షాటన చేస్తూ దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నట్లు తెలిసిందని పోలీసులు తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో పాటు సరైన ఆహారం అందక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం అందింది. మృతుడి వివరాలు, మృతికి ఖచ్చితమైన కారణాన్ని నిర్ధారించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడి ఆచూకీ లేదా గుర్తింపు తెలిసిన వారు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులను సంప్రదించాలని సూచించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 22-9-2026


# సర్కారు 'యూటర్న్'.. ఫలించిన పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటం

- స్కిల్ వర్సిటీలో పాలిటెక్నిక్‌ల విలీన ప్రతిపాదనకు బ్రేక్
- విద్యార్థి జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్ నేతృత్వంలో దక్కిన మహా విజయం
- 35 రోజుల పాటు అలుపెరగని దీక్ష, వ్యూహాత్మక ఆందోళనలు
- సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే యథాతథంగా పాలిటెక్నిక్ కళాశాలలు
- పాత పద్ధతిలోనే ఏఐసీటీఈ నిబంధనలు, పరీక్షల విధానం
- అధ్యాపకుల సహాయ నిరాకరణ, జేఏసీ ఒత్తిడితో దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (తెలుగు జ్యోతి) :** రాష్ట్రంలో గత 35 రోజులుగా పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు చేస్తున్న సమరశీల పోరాటం ఎట్టకేలకు ఫలించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను విలీనం చేయాలన్న ప్రతిపాదనపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది. విద్యార్థి లోకం కదం తొక్కడం, అధ్యాపకులు సహాయ నిరాకరణ చేపట్టడంతో దిగొచ్చిన సర్కార్.. పాత పద్ధతిలోనే పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలని కీలక నిర్ణయం తీసుకుంది.

**ఎరవెల్లి జగన్ నాయకత్వానికి దక్కిన అరుదైన విజయం**

పాలిటెక్నిక్ కళాశాలల మనుగడను ప్రశ్నార్థకం చేసేలా ఉన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా.. పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్ సాగించిన పోరాటం ఈ విజయానికి ప్రధాన కారణం. గత 35 రోజులుగా ఆయన విద్యార్థులు, జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నేతలను సమన్వయం చేసుకుంటూ ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. నిరంతర సమావేశాలు, భారీ ధర్నాలు, వినూత్న నిరసనలతో విద్యార్థుల సమస్యలను, వారి ఆవేదనను ప్రభుత్వ పెద్దల చెవిన వేయడంలో ఎరవెల్లి జగన్ నూటికి నూరు శాతం సఫలమయ్యారు. ఆయన అలుపెరగని దీక్ష, వ్యూహాత్మక పోరాటం వల్లే ప్రభుత్వం వెనక్కి తగ్గిందని విద్యార్థి లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. లక్షలాది మంది విద్యార్థులకు అండగా నిలిచి, సర్కారు మెడలు వంచి ఈ మహా విజయాన్ని సాధించిన జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.

**యథాతథంగా సాంకేతిక విద్యాశాఖ**

విద్యార్థి జేఏసీ ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో.. సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు యథాతథంగా కొనసాగనున్నాయి. సాంకేతిక విద్యాశాఖ, రాష్ట్ర సాంకేతిక విద్యామండలిల మనుగడకు వచ్చిన ముప్పు తప్పింది. స్కిల్ వర్సిటీకి అనుబంధంగా సాంకేతిక విద్యాశాఖలో ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియకు కూడా ప్రభుత్వం తక్షణమే బ్రేక్ వేసింది.

**పాత పద్ధతిలోనే పరీక్షలు**

డిప్లొమా కోర్సుల నిర్వహణలో ఎలాంటి మార్పు ఉండబోదని ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అఖిల భారత సాంకేతిక విద్యామండలి నిబంధనలు, అకడమిక్ సిలబస్, పరీక్షల విధానం పూర్తిగా పాత పద్ధతిలోనే కొనసాగుతాయని ప్రకటించింది. ఈ ఆందోళనల్లో విద్యార్థులతో పాటు పాలిటెక్నిక్ అధ్యాపకులు కూడా ప్రత్యక్షంగా పాల్గొని సహాయ నిరాకరణ చేపట్టడం ఉద్యమానికి మరింత బలాన్నిచ్చింది. జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్ పట్టుదల, అధ్యాపకుల ఒత్తిడితో ఎట్టకేలకు పాలిటెక్నిక్ కళాశాలల పరిరక్షణ సాధ్యమైంది. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు జేఏసీ సాధించిన ఈ విజయం పాలిటెక్నిక్ విద్యా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని విద్యార్థి, అధ్యాపక సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. ఎరవెల్లి జగన్ కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

**14 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు -- ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్ష**



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గాయత్రి నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వత్ నగర్, టీమ్ శక్తి సేన -- తులసి నగర్, గాయత్రి నగర్, ఇండోర్ షటిల్ కోర్టు పక్కన పర్వత్ నగర్, శ్రీ చైతన్య స్కూల్ రోడ్ నంబర్ 9, వివేకానంద నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి, విఘ్నేశ్వరునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు 14 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, ఉల్లాసంగా, ఉత్సాహంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, క్షేమంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలందరినీ ఐక్యం చేసే ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలని, భక్తిశ్రద్ధలతో పాటు సోదరభావం, ఐక్యత, సేవా స్ఫూర్తితో ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించి, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# బ్లూ బాయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక పూజలు

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దారం సతీష్ గుప్తా**



**బాలానగర్, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బాలానగర్‌లోని రాజు కాలనీ రోడ్డులో బ్లూ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి వాణిజ్య విభాగం అధ్యక్షులు దారం సతీష్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దారం సతీష్ గుప్తా మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో బ్లూ బాయ్స్ సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో రాజు కాలనీ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం




తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

# నవరాత్రి ఉత్సవాలలో అన్నదానం చేయడం మహోన్నతమైన సేవ

**వినాయక ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనం, యువత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు డివిజన్ లలో శేఖర్ గజానంద్, అశోక్ ముదిరాజ్, తూము కొండల్ రావు, శేఖర్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, పలు కమిటీ సభ్యుల ఆహ్వానల మేరకు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను సందర్శించి, బొజ్జ గణపయ్యను దర్శించుకుని స్వామివారి పూజ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి ఎదురయ్యే విఘ్నాలన్నీ తొలగిపోయి రాష్ట్రం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించడం జరిగిందని అన్నారు. సకల సంకల్పాలకు విఘ్నాలు తొలగించి, మన అడుగులకు విజయబాటలు వేయాలని జ్ఞానాన్ని, ధైర్యాన్ని, సత్ప్రవర్తనను ప్రసాదించాలని ఆదిపూజ్యుడైన ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. వినాయక ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనం, యువత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్, ఏ, బి బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు, తూము సంతోష్, సాధు ప్రతాప్ రెడ్డి, సతీష్ గౌడ్, మొయినుద్దీన్, సుంకన్న, ఎడ్ల ప్రభాకర్, రాము గౌడ్, విట్టల్ రెడ్డి, సచిన్, మల్లేష్ యాదవ్, కర్క పెంటయ్య, కొండల్ రెడ్డి, కుమార్ యాదవ్, కనకయ్య ముదిరాజ్, యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్బీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బొజ్జ గణపయ్య లడ్డూ వేలంపాట

**రూ.1,60,000 వేలకు దక్కించుకున్న దండ రామకృష్ణారెడ్డి**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుచిత్ర పరిధిలోగల ఎస్సీఎల్ గోదావరి ఎల్బీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడి లడ్డూను నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో రూ.1,60,000 వేలకు దండ రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. దండ రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు లడ్డూను దక్కించుకోవడంతో నిర్వాహకులు, స్థానిక భక్తులు వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# పాపి రెడ్డి నగర్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోగల పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 8సి బ్లాక్,14బి బ్లాక్ రోడ్డు స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్దకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజలో పాల్గొని అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ని, ఇతర నాయకులను వినాయక మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు మహాగణపతి స్వామి వారిని మన అందరిపై, ప్రజలు అందరు చల్లగా అష్టఐశ్వర్య లతో, ఆయురారోగ్యాలతో వుండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, రమేష్ యాదవ్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వావిళ్ల బగ్గయ్య, మాయ బాలనర్సయ్య, డాకురి అక్కిరెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, వంగర శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ యాదవ్, పాండుగౌడ్, చంద్రయ్య, రాజ నరసింహ రెడ్డి, గోపాల్, దొడ్ల సాయి రెడ్డి, కృష్ణ, వెంకట్ రెడ్డి, సాయి, బి వీ కే శ్రీకాంత్, సంతోష్ గుప్త, రాజిరెడ్డి, రాజేందర్, మల్లేష్ మేస్త్రి, ఉపేందర్, మహేందర్ రెడ్డి, నాగార్జున, మల్ల రెడ్డి, చిన్న, వెంకట్ రెడ్డి, అనిల్, రంగారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ కాంత్, సుశీల్, ప్రతాప్ రెడ్డి, రమణ చారి, వెంకట్ రెడ్డి, సునీల్, దామోదర్ రెడ్డి, జితేందర్, హనుమంతు యాదవ్, జగన్ రెడ్డి, రాజు, రవి నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమములో పాల్గొన్న: జనసేన నాయకులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్‌లో జనసేన నాయకుడు బోగాది వెంకటేశ్వర్ రావు ఆహ్వానం మేరకు వినాయక నవరాత్రుల వేడుకల సందర్భంగా నిర్వహించిన, ప్రత్యేక పూజలకు, అన్నసమారాధన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర జనసేన ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పాల్గొని భక్తులతో కలిసి అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, భరత్ గౌడ్, స్వాతి గౌడ్, బస్తీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# అటవీ--రెవెన్యూ భూ సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

**జాయింట్ సర్వేలను వేగవంతం చేసి స్పష్టమైన నివేదికలు సమర్పించాలి.**

**పెండింగ్ భూ సర్వేలు, వివాదాలను గడువులోగా పరిష్కరించాలి.**

**అభివృద్ధి ప్రాజెక్టులకు భూసేకరణలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి.**

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 21:** జిల్లాలో అటవీ, రెవెన్యూ భూ సమస్యలు, వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ, భూ సర్వేలు, అటవీ భూముల సరిహద్దుల నిర్ధారణ, పోడు భూములు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్,అటవీ శాఖ అధికారులు, తహసీల్దార్లు, సర్వేయర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



అటవీ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయంతో భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. కార్యాలయాల మధ్య లేఖల మార్పిడికే పరిమితం కాకుండా సంబంధిత అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రికార్డులు, వాస్తవ పరిస్థితులను పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. జాయింట్ సర్వేలను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి స్పష్టమైన సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పాపకొల్లు గ్రామంలోని అటవీ, ప్రభుత్వ, పట్టా భూముల సరిహద్దులు, పాత రికార్డులకు సంబంధించిన భూ వివాదాన్ని సమావేశంలో సమీక్షించారు. పాత ఖాస్రా పహాణీ, రెవెన్యూ రికార్డులు, ప్రస్తుత రికార్డులను పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. సర్వే నంబర్ 90తో పాటు ఇతర పెండింగ్ సర్వేలను కూడా పూర్తి చేయాలని సూచించారు. అశ్వాపురం పరిధిలోని తుమ్మలచెరువు, మామిళ్లగూడెం ప్రాంతాల్లో అటవీ సరిహద్దుకు వెలుపల ఉన్న భూములకు సంబంధించిన లబ్ధిదారుల దరఖాస్తులు, పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ ప్రక్రియపై సమీక్షించారు. అర్హులైన గిరిజనులకు హక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎండోమెంట్స్ భూముల సరిహద్దుల నిర్ధారణ, ఆక్రమణలకు సంబంధించిన అంశాలపై కూడా సమీక్ష జరిగింది. సంబంధిత భూములను గుర్తించి బౌండరీ ఫిక్సేషన్ పూర్తి చేయడానికి సర్వేయర్లను మోహరించాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. హైదరాబాద్--భద్రాచలం జాతీయ రహదారి ఎన్ హెచ్ -930జూ విస్తరణకు సంబంధించిన అటవీ భూముల మళ్లింపు, ప్రత్యామ్నాయ అటవీకరణ భూముల గుర్తింపు అంశాలను సమీక్షించారు. ప్రతిపాదిత సి ఎ భూములకు అవసరమైన రహదారి సౌకర్యం, భూ రికార్డులు, నాన్-ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లను సిద్ధం చేసి తదుపరి ప్రతిపాదనలు వేగంగా పంపాలని అధికారులను ఆదేశించారు. సీతమ్మ సాగర్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన అటవీ భూముల మళ్లింపు ప్రతిపాదనల్లో ఉన్న అభ్యంతరాలు, సి ఎ భూములకు సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. పాత ప్రాజెక్టులకు సంబంధించిన కంప్లయన్స్‌ను పూర్తి చేసి అనుమతుల ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెట్‌ల్యాండ్స్ గుర్తింపు, సంరక్షణపై కూడా కలెక్టర్ సమీక్షించారు. నీటి వనరులకు డి జి పీడీజీపీస్ సర్వే , హద్దుల నిర్ధారణను వేగవంతం చేసి అర్హత ఉన్న ప్రాంతాల్లో వెట్‌ల్యాండ్ నోటిఫికేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను పొందే విధంగా ప్రతిపాదనలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలవరం బ్యాక్‌వాటర్స్, పులుసుబొంత ప్రాజెక్టు, సింగరేణి సిఎ భూములకు సంబంధించిన అంశాలపై కూడా సమీక్ష జరిగింది. వివిధ శాఖలకు గతంలో కేటాయించిన సి ఎ భూముల వివరాలను సమగ్రంగా సేకరించి క్రాస్ వెరిఫికేషన్ చేయాలని, రైతుల అభ్యంతరాలు ఉన్న ప్రాంతాల్లో రికార్డులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. భూ సర్వేలు, అటవీ--రెవెన్యూ సరిహద్దులు, పెండింగ్ భూ వివాదాల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. పనుల్లో అనవసర జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా సర్వేలు పూర్తి చేసి, సంబంధిత ఉన్నతాధికారులకు సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.



## గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో భారీ గణపతి నిమజ్జనం... అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్, గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథుని నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథులు కార్పొరేటర్ రోజా దేవి రంగారావు, గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, విచ్చేసి గణనాథునికి పూజలు నిర్వహించి గణనాథుడు నిమజ్జనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, బి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, చంగల్రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, శ్రీధర్, సూర్యనారాయణ, వేణుగోపాల్, సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరావు, ఆర్కే యూత్ కమిటీ సభ్యులు నందు, అశ్విత్, రిత్విక్, రోహిత్, భార్గవ్, కళ్యాణ్, సాయి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించి స్వామి వారి నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫతేనగర్‌లో గణేష్ మండపాలను సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఫతేనగర్‌లో పర్యటించి పలు గణేష్ మండపాలను సందర్శించారు. ఎఫ్ బి జి వై ఎ అసోసియేషన్, బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో భాగంగా ఆయన వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్, వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఎంపీ ఈటల రాజేందర్‌ను పలు గణేష్ మండపాలకు తీసుకెళ్లారు. మండపాల వద్ద జరుగుతున్న ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ, నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులతో మాట్లాడారు. ఫతేనగర్‌లో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలను అభినందించిన ఈటల రాజేందర్, మండపాల నిర్వాహకులకు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, ఎఫ్ బి జి వై ఎ అసోసియేషన్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మూసాపేట్ పరిధిలోని జిల్లా బస్తీలో ఉత్సాహపరితంగా వినాయకుడి లడ్డూ వేలం పాట

**రూ. 51,000 వేలకు దక్కించుకున్న సీనియర్ పాత్రికేయులు దాదే వెంకట్ కుటుంబ సభ్యులు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్ జిల్లా బస్తీలో జిల్లా వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడి లడ్డూను నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో మూసాపేట్ వాస్తవ్యులు, సీనియర్ పాత్రికేయులు దాదే వెంకట్ కుటుంబ సభ్యులు రూ.51,000 వేలకు దక్కించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. దాదే వెంకట్ కుటుంబ సభ్యులు లడ్డూను దక్కించుకోవడంతో నిర్వాహకులు, మున్నూరు రాజ్ కుమార్, రమ్య, స్థానిక భక్తులు వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండపం నిర్వాహకులు జిల్ల మధు, జిల్ల వేణు గోపాల్, జిల్ల శివ కుమార్, జిల్ల శ్రీధర్, జిల్ల యోగేష్, సతీష్,, జిల్లా బస్తీకి చెందిన భక్తులు, యువత, స్థానికులు, వినాయక మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతినే పూజిద్దాం.. ప్రకృతిని కాపాడుదాం

**ఆస్బెస్టాస్ కాలనీలో ఘనంగా గణపతి హోమం -- కమిటీ అధ్యక్షుడు పొన్నాల నాగరాజు**




**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి ఆస్బెస్టాస్ కాలనీలోని పీఎన్ఆర్ గల్లీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గణేష్ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలంతా ఐకమత్యంగా ప్రతిరోజూ నిత్య పూజలు నిర్వహిస్తూ స్వామివారికి ప్రత్యేక సేవలు చేస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజామున గణపతి హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. దంపతులు భక్తిశ్రద్ధలతో హోమంలో పాల్గొని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గణేష్ కమిటీ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు మాట్లాడుతూ "మట్టి గణపతినే పూజిద్దాం.. రంగు విగ్రహాలను వద్దనేద్దాం. మట్టి విగ్రహం ప్రకృతికి మేలు చేస్తుంది. మన సంప్రదాయాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి గణపతులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. కాలనీ ప్రజలంతా కలిసికట్టుగా గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని, భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు సుధీర్ ఠాకూర్, సోని, మనోహర్, మనస, గోలి అర్జున్ రావు, సీత, శ్రీనివాస్, విఘ్నేష్, వైష్ణవి, వారుణిక, నివేదిత, ప్రతాప్ తదితరులతో పాటు కమిటీ అధ్యక్షుడు పొన్నాల నాగరాజు, సంధ్య పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా పని చేయాలి

**ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాసరెడ్డి**

**పరిగి నియోజకవర్గంలో 'వేకువ' మీడియా నూతన కార్యాలయం ప్రారంభం**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాసరెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండలంలో సోమవారం వేకువ మీడియా నూతన కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వేకువ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేకువ యాప్, 'వేకువ టాక్స్' పాడ్‌కాస్ట్‌లు, ఇంటర్వ్యూలు, వారపత్రిక, డాక్యుమెం టరీలు తదితర విభిన్న మీడియా కార్యక్రమాల గురించి నిర్వాహకులు వివరించారు. ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల సమస్యలు, స్థానిక ప్రతిభ, సామాజిక అంశాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేకువ మీడియా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిరోజ్ గూడ గణనాథుడికి ప్రత్యేక పూజలు

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న నేపథ్యంలో బాలానగర్ డివిజన్ ఫిరోజ్‌గూడలో భక్తుల సందడి నెలకొంది. ఫిరోజ్‌గూడ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఫిరోజ్‌గూడ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

## వినాయక ఉత్సవాల్లో భాగంగా 1,500 నుంచి 2,000 మందికి అన్నప్రసాద వితరణ

## ముఖ్యఅతిథిగా జగద్గిరిగుట్ట సిఐ సురేష్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్):** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్, ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్రావు, పంతం వెంకటేష్ పటేల్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1,500 నుంచి 2,000 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంతో ప్రగతి నగర్1 ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఏకదంతా యూత్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా వినాయక ఉత్సవాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తూ వస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి జగద్గిరిగుట్ట సిఐ సురేష్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు బాలు యాదవ్, డివిజన్ బిజెపి జనరల్ సెక్రెటరీ రజనీగౌడ్, బీజేవైఎం యూత్ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మల్లేష్ పటేల్, వాణి, అనిత, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ప్రగతి నగర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: చిరుమర్తి లింగయ్య

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి 30వ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా స్థానిక కౌన్సిలర్ నిమ్మనగోటి శ్రీనివాస్, కవిత ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. అంతకుముందు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చిరుమర్తి లింగయ్య, ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. లింగయ్య మాట్లాడుతూ, గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న యువశక్తి యువజన సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డు కౌన్సిలర్స్ షబానా అజీమ్, 9వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జ్ ఆగు అశోక్ , యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణంపై అవగాహనకు బాబుల్ ఎకో ఫిల్మ్ ఫెస్టివల్






**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 21:** ఐఐటీ హైదరాబాద్‌లో 11వ బాబుల్ ఎకో ఫిల్మ్ ఫెస్టివల్‌ను సెప్టెంబర్ 19న నిర్వహించారు. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ రేంజ్‌ల్యాండ్స్ అండ్ పాస్టోరలిస్ట్స్ 2026ను పురస్కరించుకుని సినిమాలు, చర్చలు, పర్యావరణ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఐఐటీ హైదరాబాద్ లిబరల్ ఆర్ట్స్ విభాగం, ఐవైఆర్‌పీ 2026 బయోడైవర్సిటీ వర్కింగ్ గ్రూప్, సౌత్ ఏషియా రీజినల్ సపోర్ట్ గ్రూప్ గ్లోబల్ కో–చైర్ డాక్టర్ రష్మి సింగ్, బాబుల్ ఎకో ఫిల్మ్ ఫెస్టివల్, బాబుల్ ఫిల్మ్స్ సొసైటీ ఎన్జీవో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి ఫెస్టివల్‌ను ప్రారంభించి కీలక ప్రసంగం చేశారు. భారతదేశంతో పాటు వివిధ దేశాలకు చెందిన చిత్రాలను ప్రదర్శించారు. రేంజ్‌ల్యాండ్స్, పశు పాలక సమాజాలు, పశుసంపద, గడ్డి భూములు, వాతావరణ మార్పు, మనుషులు––ప్రకృతి మధ్య సంబంధాలను ఈ చిత్రాలు ప్రతిబింబించాయి. జర్మనీకి చెందిన 'ప్లానెట్ షీప్', యూకేకు చెందిన 'ది బిగ్ స్టెప్పీ', భారత్‌కు చెందిన 'గ్యార్ సే', 'బగాల్' చిత్రాలను ప్రదర్శించారు. డాక్టర్ రష్మి సింగ్ రూపొందించిన 'గ్యార్ సే', 'బగాల్' డాక్యుమెంటరీలు హిమాలయ ప్రాంతంలోని పశు పాలక సమాజాలు, పర్యావరణం, వాతావరణ మార్పుపై ఆమె పరిశోధన ఆధారంగా రూపొందాయి. సినిమాల అనంతరం నిర్వహించిన చర్చల్లో పశుపాలక సమాజాల జీవన విధానం, జీవవైవిధ్య పరిరక్షణ, ప్రకృతి దృశ్యాలు, సంస్కృతి––పర్యావరణ సంబంధాలపై విద్యార్థులు, ప్రేక్షకులతో చర్చించారు. పర్యావరణ పరిరక్షణకు ఐఐటీ హైదరాబాద్ ప్రాధాన్యత ఇస్తోందని డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి తెలిపారు. ఫెస్టివల్‌లో ఫొటోగ్రఫీ ప్రదర్శన, పర్యావరణ కార్టూన్ల 'ఎకోకార్టూన్' ప్రదర్శన, రీయూజ్ అండ్ రీసైకిల్ డ్రైవ్ నిర్వహించారు. ఇద్దరు చిత్ర నిర్మాతలు వర్చువల్‌గా పాల్గొని ప్రేక్షకులతో సంభాషించారు. ఈ కార్యక్రమం ఐక్యరాజ్యసమితి ఆహార మరియు వ్యవసాయ సంస్థ మద్దతుతో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ రేంజ్‌ల్యాండ్స్ అండ్ పాస్టోరలిస్ట్స్ 2026 వేడుకల్లో భాగంగా నిర్వహించారు.



# ఇందిరమ్మ ఇళ్లలో పెరిగిన రాజకీయ జోక్యం

### అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

### సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

### పథకాల అమల్లో రాజకీయ జోక్యం వద్దు

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం బాగా పెరిగిపోయిందని,ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ నాయకుల జోక్యం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ అన్నారు.సోమవారం పాలకీడు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్నటువంటి ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో కి వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చాలా స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొంతమంది సర్పంచులు అమాయకులైన పేదల దగ్గర డబ్బులు కూడా దండుకుంటున్నారని ఆరోపించారు. అనర్హులకే ఇండ్లను మంజూరు చేస్తూ నిరుపేదలైన ఇల్లు లేని లబ్ధిదారులకు ఇల్లును మంజూరు చేయకుండా వీళ్ళకి తొత్తులుగా ఉన్న నాయకులకే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని ఇప్పటికైనా ఎంపిడిఓ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు సమగ్ర విచారణ జరిపి నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పేదల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేపీ ఓసీపీలో 'షావల్' యంత్రం ప్రారంభించిన జీఎం రాధాకృష్ణ

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి ఏరియా పరిధిలోని రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు లో రూ.58 లక్షల వ్యయంతో సమకూర్చిన నూతన షావల్ యంత్రాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ సోమవారం ప్రారంభించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి ప్రారంభానికి ముందస్తు సన్నాహకాల్లో భాగంగా డంప్‌యార్డ్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో అవసరమైన పనులకు ఈ యంత్రాన్ని వినియోగించనున్నట్లు తెలిపారు.రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ గనిని త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రారంభించనున్నట్లు జీఎం పేర్కొన్నారు. ఓవర్‌బర్డెన్ తొలగింపు, తవ్విన మట్టి, బొగ్గును డంపర్లలోకి లోడ్ చేయడం వంటి పనుల్లో షావల్ కీలకంగా ఉపయోగపడుతుందని, దీంతో ప్రాజెక్టు పనులు వేగవంతమవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టూ జీఎం జి.ఎల్.ప్రసాద్, ఏరియా ఇంజనీర్ (ఈఅండ్ఎం) బాలాజీ భగవతి, కేకే ఓసీపీ, ఆర్కేపీ ఓసీపీ మేనేజర్ రామరాజు, డీజీఎం (స్టోర్స్) రవీందర్, సూపరింటెండింగ్ ఇంజినీర్లు సంపత్, చంద్రమౌళి, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి హరి రామకృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ఎంపిక




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణ కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. సెప్టెంబర్ 19వ వివిఎం ఉద్దీపన పాఠశాలలో జరిగిన నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గాధగోని నాగరాజు , గుర్రం చిన్న చెన్నరెడ్డి ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు త్వరలో జరగనున్న నల్గొండ జిల్లా జట్టు తరఫున జిల్లాస్థాయిలో వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. క్రీడల వల్ల చదువుపై దృష్టి, జ్ఞాపకశక్తి పెరుగుతుందని. సమయపాలన, వంటి నియమాలను పాటించే అలవాట్లు మెరుగుపడతాయని అన్నారు. అంతేకాకుండా సహకారం, స్నేహభావం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. శక్తి, వేగం, ఓర్పు, చురుకుదనం,. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి సహాయపడతాయని తెలిపారు. అంతేకాకుండా క్రీడా విభాగం లో భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు కూడా సంపాదించుకోవచ్చని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# హయత్‌నగర్‌లో 'అజయ్ క్లినిక్' సీజ్

### రిజిస్ట్రేషన్ గడువు ముగిసినా వైద్యం... అర్హత లేని వ్యక్తి చికిత్స చేస్తున్నట్లు గుర్తింపు




**ఎల్బీనగర్,సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్):** హయత్‌నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న అజయ్ క్లినిక్‌ను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారుడీఎంహెచ్‌వో డా. స్వర్ణకుమారి ఆదేశాల మేరకు వైద్యఆరోగ్యశాఖ అధికారులు క్లినిక్‌లో తనిఖీలు నిర్వహించారు.అధికారుల తనిఖీల్లో క్లినిక్ డా. సురేష్ పేరుతో రిజిస్టర్ అయి ఉండగా,దాని రిజిస్ట్రేషన్ గడువు ముగిసినట్లు గుర్తించారు. అంతేకాకుండా డా. సురేష్ క్లినిక్‌లో లేని సమయంలో అర్హత లేని వ్యక్తి వైద్యం చేస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు.దీంతో నిబంధనలను ఉల్లంఘిస్తున్న క్లినిక్‌పై చర్యలు తీసుకుంటూ అధికారులు అజయ్ క్లినిక్‌ను సీజ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే విధంగా నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో డా. స్వర్ణకుమారి హెచ్చరించారు.అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్‌లు నిర్వహించడం, అర్హత లేని వ్యక్తులతో వైద్యం చేయించడం చట్టవిరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ఇలాంటి వ్యవహారాలపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

# నర్కుడలో ఘనంగా వినాయక మండపాల సందర్శన

### పలు మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నర్కుడ గ్రామంలో పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్, శంషాబాద్ మండల మాజీ జెడ్పీటీసీ బుర్కుంట సతీష్ ఆహ్వానం మేరకు ఆయన నర్కుడలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ కుల సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను కార్తీక్ రెడ్డి దర్శించుకుని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. మున్నూరు కాపు, ముదిరాజ్, యాదవ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలతో పాటు రాధా లక్ష్మీబాయి కాలనీ, శ్రీ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలోని మండపాలను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ వినాయక స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజలపై, రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సకల శుభాలు కలగాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఉత్సవాలు ఐక్యత, సోదరభావంతో కొనసాగాలని కోరారు. కార్యక్రమంలో బుర్కుంట సతీష్‌తో పాటు స్థానిక నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, మండపాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు. నర్కుడలో పలు మండపాల సందర్శన సందర్భంగా సందడి వాతావరణం నెలకొంది.

# గోనేమ్మ బస్తీలో భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు

**గణనాథుడికి ప్రత్యేక పూజలు..**

**ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరు**

**నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం**



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 21: పటాన్‌చెరు నియోజకవర్గంలోని గోనేమ్మ బస్తీలో గోనేమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. యువత, మహిళలు, కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోనేమ్మ యూత్ సభ్యులు ఎమ్మెల్సీ అంజిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే నూతన అధ్యక్షుడిని సైతం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ గోనేమ్మ బస్తీతో తనకు ఎంతోకాలంగా అనుబంధం ఉందని, బస్తీ ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో గోనేమ్మ బస్తీ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం, తీర్థప్రసాదాల పంపిణీ తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలుకూరి రాజశేఖర్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మున్నూరుకాపు కుల సంఘం ప్రతినిధులు, కాసాల శంకర్, మైలారం సత్యనారాయణ, కాసాల యాదయ్య, నాయకోటి భూపాల్, మేకల జగదీశ్, మహేష్, సతీష్, మేకల నందు, శీను, మిట్టు, గోనేమ్మ యూత్ సభ్యులు, బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఖానాపూర్ చర్చిలో ఘర్షణ.. ఇరువర్గాలపై కేసు నమోదు

**ప్రార్థన సమయంలో పరస్పరం దాడులు..**

**పలువురికి గాయాలు**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఖానాపూర్‌లోని బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పరస్పరం దాడులకు పాల్పడటంతో పలువురు గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. 1991లో నారాయణగూడ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఖానాపూర్ గ్రామంలో బ్రాంచ్ చర్చిని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. సుమారు రెండు దశాబ్దాల పాటు రామేశ్వరం నర్సింహ్మా చర్చి అధ్యక్షుడిగా కొనసాగినట్లు, రెండేళ్ల క్రితం పెద్దపులి కృష్ణ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. చర్చి నిర్వహణ, సొసైటీకి సంబంధించిన అంశాలపై కొంతకాలంగా ఇరువర్గాల మధ్య విభేదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. 2018లో రామేశ్వరం నర్సింహ్మా అధ్యక్షుడిగా, మరో పది మందిని సభ్యులుగా పేర్కొంటూ కొత్త సొసైటీని రిజిస్టర్ చేయించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ సొసైటీ చెల్లుబాటు, చర్చి స్థలానికి సంబంధించిన అంశాలపై వివాదం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో చర్చి ఆవరణలో కొత్త సొసైటీకి సంబంధించిన బోర్డు ఏర్పాటు చేసే ప్రయత్నాన్ని ప్రస్తుత అధ్యక్షుడు కృష్ణ వర్గం అడ్డుకున్నట్లు సమాచారం. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణకు దారితీసినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో కుర్చీలు, కర్రలతో పరస్పరం దాడులు చేసుకున్నట్లు ఫిర్యాదుల్లో పేర్కొన్నట్లు సమాచారం. చర్చి ఆవరణలోని సీసీ కెమెరాలు ధ్వంసమైనట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఘర్షణ సమయంలో మహిళలు, ఇతర భక్తులు ఉన్నప్పటికీ ఇరువర్గాలు పరస్పరం దాడులకు పాల్పడ్డారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఖానాపూర్ చర్చి స్థలం, సొసైటీ నిర్వహణకు సంబంధించిన అంశాలే ప్రస్తుత వివాదానికి ప్రధాన కారణమని ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. కొత్త సొసైటీ ఏర్పాటు వెనుక చర్చి స్థలాన్ని స్వాధీనం చేసుకునే ఉద్దేశం ఉందని కొందరు ఆరోపిస్తుండగా, ఆ ఆరోపణలను మరో వర్గం ఖండిస్తున్నట్లు తెలుస్తోంది. సొసైటీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ప్రస్తుత చర్చి నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఈ అంశంపై నారాయణగూడ బాప్టిస్ట్ చర్చి నిర్వాహకులు న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రామేశ్వరం నర్సింహ్మాపై నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇరువర్గాల ఫిర్యాదులను స్వీకరించిన నార్సింగి పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరా దృశ్యాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు.

# రూ.1.50 లక్షలకు గణేష్ లడ్డూ వేలం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగీర్ దాత్రి కాలనీలోని సరైన అద్వైత అపార్ట్‌మెంట్‌లో గణేష్ నవరాత్రుల సందర్భంగా లడ్డూ వేలంపాట ఉత్సాహంగా జరిగింది. ఈ వేలంపాటలో గణేష్ లడ్డూను మణి శంకర్ రూ.1,50,304లకు కైవసం చేసుకున్నారు. అపార్ట్‌మెంట్ వాసులు, భక్తుల సమక్షంలో జరిగిన వేలంపాటలో మణి శంకర్ అత్యధిక ధరకు లడ్డూను సొంతం చేసుకున్నారు. వేలంపాట సందర్భంగా భక్తులు, అపార్ట్‌మెంట్ వాసులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# జగ్గారెడ్డిని కలిసిన నూతన డీసీసీ అధ్యక్షుడు

**చంద్రశేఖర్ రెడ్డికి ఘన సన్మానం.. అభినందనలు తెలిపిన జగ్గారెడ్డి.. పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలని సూచన**



**సంగారెడ్డి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 21:** సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడిగా నియమితులైన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డితో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్ రామ్ మందిర్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డిని జగ్గారెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నిర్మలా జగ్గారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా ఏడు సంవత్సరాలకు పైగా పనిచేశారని తెలిపారు. ఆమె హయాంలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాలకు మించి, చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. నూతన డీసీసీ అధ్యక్షుడికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జగ్గారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్మలా జగ్గారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ అందరితో సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డిపై నమ్మకంతో డీసీసీ అధ్యక్షుడిగా నియమించిన ఏఐసీసీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి ఎంపికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

**పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలని సూచన**

సంగారెడ్డి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 21: సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడిగా నియమితులైన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డితో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్ రామ్ మందిర్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డిని జగ్గారెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నిర్మలా జగ్గారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా ఏడు సంవత్సరాలకు పైగా పనిచేశారని తెలిపారు. ఆమె హయాంలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాలకు మించి, చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. నూతన డీసీసీ అధ్యక్షుడికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జగ్గారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్మలా జగ్గారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ అందరితో సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డిపై నమ్మకంతో డీసీసీ అధ్యక్షుడిగా నియమించిన ఏఐసీసీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి ఎంపికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలి

**కాటేదాన్, మైలార్దేవపల్లి డివిజన్లలో 78 గణేష్ మండపాలను సందర్శించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కాటేదాన్, మైలార్దేవపల్లి డివిజన్ల పరిధిలోని పలు గణేష్ మండపాలను ఆయన సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు. డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో బైకులపై సుడిగాలి పర్యటన నిర్వహించిన కార్తీక్ రెడ్డి సుమారు 78 గణేష్ మండపాలను సందర్శించారు. ఆయా మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొని గణపతికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తి, ఐక్యత, సేవాభావంతో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్లు, యువజన సంఘాల నిర్వాహకులను ఆయన అభినందించారు. మండపాల వద్ద యువత, భక్తులతో మాట్లాడిన కార్తీక్ రెడ్డి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించాలని సూచించారు. గణేష్ ఉత్సవాల ద్వారా యువతలో ఐక్యత, సేవాభావం మరింత పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, రాము యాదవ్, శీలం తిరుపతిరెడ్డి, మైసి రెడ్డి, రఘు యాదవ్, రాజేష్ యాదవ్, కొంపల్లి జగదీష్, నాయకులు అనిల్, వెంకటరమణ, రామకృష్ణ, కార్తీక్, నాని, రాజేష్, శశికుమార్, సంతోష్ గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు

**కబడ్డీ, కోకో, వాలీబాల్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్ టోర్నమెంట్ కం సెలక్షన్ పోటీలు రాజేంద్రనగర్ మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ శివరాంపల్లి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్ విభాగాల్లో విజయం సాధించిన జట్లు తదుపరి జోనల్ స్థాయి పోటీల్లో రాజేంద్రనగర్ మండలం తరఫున పాల్గొననున్నాయి. విజేత విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. అనంతరం విజేత జట్లకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రాజేంద్రనగర్ మండల ఇన్‌చార్జి గంగానాయక్, మాజీ జోనల్ ఇన్‌చార్జి బాలస్వామి రెడ్డి, రంగారెడ్డి జ్యోతి తదితరులు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల పీటీలు వెంకట్, సురేష్, మహేందర్, తరుణ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జూరాల నుంచి వెంటనే సాగునీరు విడుదల చేయాలి

## రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదు: ఉప్పల వెంకటేష్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటిని వెంటనే విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో ఆయన మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై పలు అంశాలను ప్రస్తావించారు. జూరాల ప్రాజెక్టులో సుమారు 8.5 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ రైతుల పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతుగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారనే భయంతోనే ముందస్తు అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పాలమూరు జిల్లాలో మిషన్ భగీరథ పథకం శ్రీశైలం నీటిపై ఆధారపడి ఉందని, ప్రస్తుతం 5 టీఎంసీల నీటిని విడుదల చేస్తే వానాకాలం పంటలను కాపాడే అవకాశం ఉంటుందని ఉప్పల వెంకటేష్ అన్నారు. వరదల సమయంలో అందుబాటులోకి వచ్చిన నీటిని పంటలకు మళ్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. శ్రీశైలానికి నీటిని విడుదల చేయడంపైనే ప్రభుత్వం శ్రద్ధ చూపుతోందని విమర్శించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మోటర్లను నిరంతరాయంగా నడిపించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ సీజన్‌లో తెలంగాణ 18 టీఎంసీల నీటిని మాత్రమే వినియోగించుకోగా, ఆంధ్రప్రదేశ్ 100 టీఎంసీలకు పైగా నీటిని తరలించుకుపోయిందని ఆయన ఆరోపించారు. రైతులు నీరు, విద్యుత్, యూరియా కోసం ఆందోళన చెందుతుంటే కాంగ్రెస్ నాయకులు కండువా కప్పుకుంటేనే సమస్యలు పరిష్కరిస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. వెలికిచర్లలో కాలువ తవ్విస్తామని హామీ ఇచ్చి రైతులను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారని విమర్శించారు. మూడేళ్లు గడిచినా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించడమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధాన పనిగా మారిందని ఉప్పల వెంకటేష్ విమర్శించారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి రైతుల సాగునీటి సమస్యను వివరించాలని డిమాండ్ చేశారు. జూరాల నుంచి సాగునీరు విడుదల చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల తరఫున పోరాటాన్ని కొనసాగిస్తుందని ఉప్పల వెంకటేష్ స్పష్టం చేశారు.



## అంజలి గార్డెన్స్‌లో ఘనంగా లడ్డూ వేలం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండ కేఎన్ఆర్ హిల్స్‌లోని అంజలి గార్డెన్స్‌లో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం కార్యక్రమం భక్తుల ఉత్సాహం మధ్య ఘనంగా జరిగింది. నార్సింగి మార్కెట్ డైరెక్టర్ లక్ష్మీశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు ఉత్సాహంగా పాల్గొని వేలంలో పోటీ పడ్డారు. ఈ సందర్భంగా మధుసూదన్--లక్ష్మీశ్రీ దంపతుల కుమారుడు వి. హర్షిల్ నాయుడు లడ్డూ వేలంలో పాల్గొని రూ.1,05,000లకు లడ్డూను దక్కించుకున్నారు. చిన్న వయసులోనే హర్షిల్ నాయుడు ఉత్సాహంగా వేలంలో పాల్గొని భారీ మొత్తానికి లడ్డూను సొంతం చేసుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లడ్డూ వేలం సందర్భంగా అంజలి గార్డెన్స్‌లో భక్తుల సందడి నెలకొంది. వినాయకుడి ఆశీస్సులతో కుటుంబ సభ్యులకు శుభం, సంతోషం కలగాలని ఆకాంక్షిస్తూ భక్తులు వేలంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా 7 అడుగుల మట్టి గణపతి

### ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా గణపతి పూజ -- అన్నప్రసాద వితరణ





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ)లో 7 అడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అకాడమీ సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ చేపట్టారు. టీజీపీఏలో అకాడమీ సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీ గత 25 సంవత్సరాలుగా రాజు, బసవరాజు, సత్యం ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తోంది. ఈ ఏడాది అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ సూచనల మేరకు పర్యావరణ హితమైన 7 అడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణ అనుకూల గణేష్ ఉత్సవాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్, అకామడేషన్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అకాడమీ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష బిస్త్‌కు గణపతి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. గణేష్ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత, సామాజిక సామరస్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని డైరెక్టర్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, నరహరి, డీఎస్పీలు ఆదూరి శ్రీనివాసరావు, భాస్కర్, సందీప్ రెడ్డి, దేవారెడ్డి, ఫోరెన్సిక్ ఏడి ధనజ, లా ఫ్యాకల్టీ విరాళం, రవికుమార్, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ యాదమ్మ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాజు, బసవరాజు, సత్యం, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు మహేష్, శ్రీనివాసరెడ్డి, క్యూఎం శ్రీను, చైతన్య, రమేష్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పథకం అండగా నిలుస్తోందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. వైద్య ఖర్చులతో అప్పుల పాలవుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన బుడాల నరసింహ ముదిరాజ్‌కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్ ముదిరాజ్, బుడాల దర్శన్ ముదిరాజ్, కొండే సాయికిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏబీఏపీ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా టి వి పుల్లంరాజు ఏకగ్రీవ ఎన్నిక



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** శబరిమల అఖిలభారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ ఏబీఏపీ ట్రస్ట్ నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం శబరిమల నారాయణతోడు లోని అఖిలభారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ అన్నదాన మందిరంలో నిర్వహించారు ప్రతి రెండేళ్లకోసారి జరిగే ట్రస్ట్ ద్వైవార్షిక ఎన్నికలను ఏబీఏపీ మేనేజింగ్ ట్రస్టీ పి ఎన్ కె మేనన్ ఎన్నికల అధికారిగా ఏబీఏపీ ప్రధాన కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్ పరిశీలకుల పర్యవేక్షణలో నిర్వహించారు ఈ ఎన్నికల్లో తెలంగాణకు చెందిన డా తోకచిచ్చు వెంకట పుల్లంరాజు టి వి పుల్లంరాజు ఏబీఏపీ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కేరళకు చెందిన కె అయ్యప్పదాస్ అధ్యక్షులుగా తెలంగాణకు చెందిన టి వి పుల్లంరాజు ప్రధాన కార్యదర్శిగా తమిళనాడుకు చెందిన ఆర్ వెంకటేశన్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

**ట్రస్ట్ సభ్యులుగా వివిధ రాష్ట్రాల ప్రతినిధులు**

ట్రస్ట్ సభ్యులుగా తెలంగాణ నుంచి రాచర్ల రమేష్ హైదరాబాద్ బయ్యాన సంతోష్ హనుమకొండ ఆంధ్రప్రదేశ్ నుంచి లంకబాబు విజయవాడ ప్రవీణ్ నంబూద్రి విశాఖపట్నం తమిళనాడు నుంచి ఎల్ ఆర్ రాజు కరూర్ వినాయగం రాణిపేట టి వెంకటేశన్ తిరువణ్ణామలై కర్ణాటక నుంచి వంశీకృష్ణ ఎన్నికయ్యారు

**భక్తులకు మరింత మెరుగైన అన్నప్రసాద సేవలు**

ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన టి వి పుల్లంరాజు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏబీఏపీ ట్రస్ట్ సేవలను మరింత విస్తరించేందుకు ట్రస్ట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ముఖ్యంగా మండల మకరవిళక్కు సీజన్‌లో శబరిమలకు వచ్చే అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన మండపం ద్వారా నాణ్యమైన రుచికరమైన అన్నప్రసాదాన్ని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు మండల మకరవిళక్కు సీజన్‌లో సుమారు ఎనిమిది లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించే విధంగా ప్రణాళికలు రూపొందించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని పుల్లంరాజు తెలిపారు

**తెలుగు రాష్ట్రాలకు గౌరవం**

అయ్యప్ప స్వామి భక్తుల సేవా ట్రస్ట్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తికి ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం ఇదే ప్రథమమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పుల్లంరాజు ఏకగ్రీవ ఎన్నిక పట్ల తెలంగాణతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన అయ్యప్ప స్వామి భక్తులు, ఏబీఏపీ ప్రతినిధులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు ప్రధాన కార్యదర్శిగా పుల్లంరాజు ఎన్నిక కావడం ద్వారా శబరిమలలో అయ్యప్ప స్వామి భక్తులకు అందించే సేవల్లో తెలుగు రాష్ట్రాల భాగస్వామ్యం మరింత పెరగనుందని పలువురు అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా టి వి పుల్లంరాజును పలువురు అయ్యప్ప స్వామి భక్తులు, ఏబీఏపీ ప్రతినిధులు ప్రముఖులు అభినందించారు

## రాజేష్ మృతిపై NHRCలో పిటిషన్!

### ఈశ్వరమ్మ యాదవ్ ఫోన్‌పై విచారణ జరపాలి

### మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి:

### మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివకుమార్

ఎల్బీనగర్ సెప్టెంబర్ 21 ( క్రైమ్ మిర్రర్): ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రాజేష్ మృతిపైజాతీయ మానవ హక్కుల కమిషన్ (చీఎ=జ)లో పిటిషన్ దాఖలు చేసినట్లు ఫోకస్ హ్యుమన్ రైట్స్‌కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంపల్లి శివకుమార్ తెలిపారు. రాజేష్ మృతిపై స్వయంచాలకంగాకేసు నమోదు చే సి, అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టాలని పిటిషన్‌లో కోరినట్లువెల్లడించారు. రాజేష్ మృతికి సంబంధించిన వాస్తవాలను తెలుసుకునే క్రమంలో వనస్థలిపురం ఏసీపీతోపాటుసంబంధిత పోలీసు అధికారులను కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నట్లు శివకుమార్ తెలిపారు. మృతికి దారితీసిన పరిస్థితులు, ఘటనకు ముందు చోటుచేసుకున్నపరిణామాలపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు. యాదగిరిగుట్ట బోర్డు సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్ వ్యవహారంపై కూడా స్పష్టత రావాల్సి ఉందని శివకుమార్ పేర్కొన్నారు. రాజేష్ తల్లికి అర్ధరాత్రి ఆమె ఎందుకు ఫోన్ చేశారు? పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎందుకు సూచించారు? రాజేష్ కుటుంబంతోఆమెకు ఉన్న సంబంధం ఏమిటి? అనే అంశాలపైవిచారణ జరపాలనికోరారు. రాజకీయ నాయకురాలిగాప్రజలకుసలహాలు ఇవ్వడం సాధారణమే అయినప్పటికీ రాజేష్ తల్లికి ప్రత్యేకంగా ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించిన సందర్భం, దాని నేపథ్యం, కారణాలను దర్యాప్తులో భాగంగా పరిశీలించాలని ఆయన కోరారు. ఫోన్ సంభాషణ జరిగిన పరిస్థితులు,అందుకు దారితీసిన కారణాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని అన్నారు. రాజేష్ మృతికి సంబంధించిన ప్రతి అంశాన్ని పరిశీలించి, ఎలాంటిఅనుమానాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలనిశివకుమార్ డిమాండ్ చేశారు వాస్తవాలు వెలుగులోకి వచ్చేలా పోలీసు,మానవ హక్కుల సంస్థలు సమగ్రంగా విచారణ జరపాలని కోరారు.

## హయత్‌నగర్‌లో రూ.5 కోట్ల ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసం

**ఎల్బీనగర్ సెప్టెంబర్21 (క్రైమ్ మిర్రర్):** ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో హయత్‌నగర్‌లోభారీ మోసం వెలుగులోకివచ్చింది. ఇవాజు ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే నెలకు లక్షల్లో లాభాలు వస్తాయని వెంకటేశ్వరప్ప నమ్మించాడని బాధితులు ఆరోపించారు. అతని మాటలు నమ్మి ఒకే కాలనీకి చెందిన సుమారు 200 మందిపెట్టుబడులు పెట్టినట్లు తెలిపారు. ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్‌ను అకస్మాత్తుగా మూసివేయడంతో తాము మోసపోయినట్లుబాధితులు గుర్తించారు. ఈ వ్యవహారంలో సుమారు రూ.4 కోట్లనుంచి రూ5 కోట్ల వరకునష్టపోయినట్లు బాధితులు తెలిపారు. దీంతో పెద్ద సంఖ్యలో బాధితులు హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. తమ నుంచి తీసుకున్న డబ్బును తిరిగి ఇప్పించిమోసానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు పోలీసులను కోరారుభాదితులు ఇచ్చినఫ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీటెక్టీవ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు.

## రూ.6.60 లక్షలకు గణేష్ లడ్డూ వేలం




గండిపేట(క్రైమ్ మిర్రర్): బండ్లగూడ జాగీర్‌లోని వైష్ణవి హౌడీ గ్రేటర్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద లడ్డూ వేలంపాట ఉత్సాహంగా జరిగింది. గణేష్ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ఈ వేలంలో గణేష్ లడ్డూను ల్యాండ్‌లార్డ్స్ రూ.6,60,000లకు దక్కించుకున్నారు. అపార్ట్‌మెంట్ వాసులు, భక్తుల సమక్షంలో జరిగిన లడ్డూ వేలంలో ల్యాండ్‌లార్డ్స్ అత్యధిక ధరకు లడ్డూను సొంతం చేసుకున్నారు. వేలం కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ వద్ద పార్క్ చేసిన ఆటోలో మహిళ మృతి



గండిపేట(క్రైమ్ మిర్రర్): సిటీ ప్లాజా ఫంక్షన్ హాల్ వద్ద పార్క్ చేసిన ప్రయాణికుల ఆటోలో గుర్తుతెలియని మహిళ మృతిచెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. సెప్టెంబర్ 20న సాయంత్రం 4 గంటల సమయంలో డయల్-100కు సమాచారం అందడంతో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆటో యజమాని తన ఏపి28టిసి4894 నంబర్ గల ఆటోను ఫంక్షన్ హాల్ వద్ద పార్క్ చేసి ఇంటికి వెళ్లాడు. తిరిగి వచ్చి చూడగా సుమారు 35--40 ఏళ్ల వయస్సున్న గుర్తుతెలియని మహిళ ఆటోలో మృతిచెంది ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. స్థానికుల విచారణలో సదరు మహిళ గతంలో ఆ ప్రాంతంలో భిక్షాటన చేస్తూ, దుకాణాల సమీపంలో నిద్రిస్తూ కనిపించేదని తెలిసింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, మహిళ గుర్తింపు కోసం దర్యాప్తు చేపట్టారు. ఆమె కుటుంబ సభ్యులు, బంధువుల ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

10 మంగళవారం 22-9-2026


# మార్కండేయ నగర్‌లో ఘనంగా గణేష్ అన్నదాన కార్యక్రమం





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గణేష్ నవరాత్రుల సందర్భంగా కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, నవోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో అన్నదానం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భక్తులు, స్థానికులు ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏర్వ సత్యనారాయణ, గద్దె కృష్ణ, కోట జగదీష్, పగిడిమర్రి సూర్యనారాయణ, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడం రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, మామిడి శెట్టి శ్రీనివాస్, పిసికె భాస్కర్, ముషం నరేష్, కర్నాటి శ్రీనివాస్, చంద్రయ్య, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్ కుమార్, ఉడుత సురేష్, యాదగిరి భాస్కర్, రావుల నవీన్, గుత్తి మల్లేష్, ఏ. సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎన్. ధనంజయ, సరికొండ వెంకటేష్, టి. ప్రేమ్ గౌడ్, కళ్లెం లక్ష్మారెడ్డి, యంజాల శేఖర్ తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.



## గణేష్ మండపాలను సందర్శించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి గగన్‌పహాడ్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తులతో కలిసి గణనాథుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. గగన్‌పహాడ్‌లోని శ్రీ శివ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడిని కార్తీక్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శీలం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణ, భక్తుల సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, శీలం తిరుపతిరెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, గుమ్మడి కుమార్, నోముల రాము యాదవ్, పట్లోళ్ల శ్రీధర్ రెడ్డి, వల్లూరి నాగేష్, సూరెడ్డి సాయికృష్ణారెడ్డి, సంతోష్ రెడ్డి, గ్రామ పెద్దలు, వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ : ఏర్వ సత్యనారాయణ, రాపోలు సత్తయ్య

**గండిపేట : ( క్రైమ్ మిర్రర్ ):** నిజాం నిరంకుశ, ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహా యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ, రాపోలు సత్తయ్య కొనియాడారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు తెలంగాణ కోసం సాగిన పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భావన ఋషి నగర్ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో సోమవారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొండా లక్ష్మణ్ బాపూజీ సాహసోపేతంగా పోరాడారని తెలిపారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ప్రజల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. శాసన మండలి సభ్యుడిగా ప్రజాసేవ అందించడంతో పాటు తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు



కాశీగారి యాదగిరి, దొంత రాజు, కొంపల్లి జగదీష్, సామల యాదయ్య, బండారి యాదగిరి, బిర్రు రాధాకృష్ణ, ఈప్పలపల్లి చిరంజీవి, సిద్దిరాల రాజ్‌కుమార్, కైరాంకొండ శ్రీనివాస్, కోట శ్యామ్‌కుమార్, ఏర్వ కుమారస్వామి, గంజి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## షూటింగ్‌లో సత్తా.. రాష్ట్ర స్థాయికి నలుగురు


### మిర్యాలగూడ కేంద్రీయ విద్యాలయ విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, సెప్టెంబరు 21: జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో మిర్యాలగూడ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు సత్తా చాటారు. కోదాడలోని ఎస్ఆర్ఎం ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఈ నెల 20న నిర్వహించిన జిల్లా స్థాయి షూటింగ్ మీట్‌లో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14 ఓపెన్ సైట్ షూటింగ్ విభాగంలో డి. హర్షిత్ రాథోడ్, అండర్-17 పీసీపీ షూటింగ్ విభాగంలో ప్రణతి, శ్రీలాస్య, అండర్-19 ఓపెన్ సైట్ షూటింగ్ విభాగంలో నిఖిల్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థుల అంకితభావం, క్రమశిక్షణతో కూడిన సాధన, నిరంతర అభ్యాసం కారణంగానే ఈ విజయాన్ని సాధించారని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మిర్యాలగూడ కేంద్రీయ విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రవి విద్యార్థులను, శిక్షణ అందించిన స్పోర్ట్స్ కోచ్ సతీష్‌ను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు.


## ఐటీసీ కోహినూర్ వివాదంలో కీలక మలుపు

### 13 మంది హక్కుదారులకు రక్షణ కల్పించాలన్న కోర్టు ఆదేశాలపై చర్చ.. తప్పుడు ధర్నాలు, బెదిరింపుల ఆరోపణలపై పోలీసుల దృష్టి





హైదరాబాద్, మాదాపూర్: ఐటీసీ కోహినూర్ ప్రాంతానికి సంబంధించిన షాపుల వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. కోర్టులో తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని పేర్కొంటున్న 13 మంది వ్యక్తులు.. కోర్టు ఆదేశాల మేరకు తమ షాపులను ఏర్పాటు చేసుకునేందుకు, అవసరమైన రక్షణ కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తమ హక్కులకు విఘాతం కలిగించేలా కొంతమంది వ్యక్తులు తప్పుడు ధర్నాలు, నిరసనలు నిర్వహిస్తున్నారని 13 మంది ఆరోపిస్తున్నారు. మాదాపూర్ ప్రాంతానికి సంబంధం లేని వ్యక్తులు వచ్చి తమను బెదిరిస్తున్నారంటూ వారు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో బెదిరింపులు, తప్పుడు ప్రచారం, ధర్నాలకు సంబంధించిన ఆరోపణలపై సైబరాబాద్ పోలీసుల దృష్టికి ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టనున్నట్లు సమాచారం



## నార్సింగిలో ఘనంగా గణేష్ నవరాత్రుల పూజా కార్యక్రమం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి సర్కిల్ పరిధిలోని లక్ష్మమ్మ దేవాలయ ఆవరణలో జై సాంబవి భక్త సమాజం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నార్సింగి నాలుగో వార్డు మాజీ వార్డు సభ్యురాలు జల్లి రేఖ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణలు, భక్తిశ్రద్ధల మధ్య గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, క్యాతం అశోక్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మాజీ ఎంపీటీసీ కైరం కొండ సంధ్యా రాము నేత, సాయిరాం, కొల్లూరు లడ్డు, జల్లి మహేష్, దివ్య, లావణ్య, శిరీష, గీత తదితర నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## రూ.20.30 కోట్లతో కోదాడ--హుజూర్‌నగర్ బస్‌స్టేషన్లకు మహర్దశ

**కోదాడలో రూ.16.80 కోట్లతో అధునాతన బస్‌స్టేషన్.. హుజూర్‌నగర్‌లో రూ.3.50 కోట్లతో ఆధునికీకరణ**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రజా రవాణాకు కొత్త రూపు.. పనులు వేగవంతం చేయాలని ఆదేశం**

**కోదాడ సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్):** మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృషితో కోదాడ, హుజూర్‌నగర్ పట్టణాల్లో ప్రజా రవాణా వ్యవస్థకు కొత్త రూపు రానుంది. రెండు పట్టణాల్లోని బస్‌స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం మొత్తం రూ. 20.30 కోట్ల నిధులను కేటాయించి ఆధునిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతోంది. కోదాడలో అధునాతన బస్‌స్టేషన్ నిర్మాణానికి రూ. 16.80 కోట్లు, హుజూర్‌నగర్ బస్‌స్టేషన్ పునరుద్ధరణ, ఆధునికీకరణకు రూ. 3.50 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు రెండు బస్‌స్టేషన్ల నిర్మాణ ప్రణాళికలు, ప్రతిపాదిత నమూనాలు, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలు, పనుల పురోగతిపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బస్‌స్టేషన్ల అభివృద్ధి పనులను వేగవంతం చేసి, సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని టీజీఎస్‌ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రయాణికుల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ మేరకు రెండు బస్‌స్టేషన్ల నిర్మాణ ప్రణాళికలు, ప్రతిపాదిత నమూనాలు, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలు, పనుల పురోగతిపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బస్‌స్టేషన్ల అభివృద్ధి పనులను వేగవంతం చేసి, సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని టీజీఎస్‌ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రయాణికుల సౌకర్యాలకు అత్యంత



ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఐదు కరాల్లో కోదాడ ఆధునిక బస్‌స్టేషన్‌ప్రధాన రవాణా కూడలిగా ఉన్న కోదాడ పట్టణంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో అధునాతన బస్‌స్టేషన్‌ను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. సుమారు 65,700 చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణంతో రెండు అంతస్తుల ప్రధాన టెర్మినల్ భవనాన్ని నిర్మించనున్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని విశాలమైన బస్ బేలు, నిరీక్షణ ప్రాంగణం, క్రమబద్ధమైన బస్ డ్రైవ్‌వేలు, కార్లు, ద్విచక్ర వాహనాలు, టాక్సీలు, ఆటోల కోసం ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ పాయింట్లు, వేర్వేరు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా క్యాబిన్లు, సెన్సర్ బారికేడ్లు, పచ్చదనంతో కూడిన ప్రాంగణం వంటి సదుపాయాలను ప్రతిపాదించారు. ప్రయాణికుల సౌకర్యాలతో పాటు ఆర్టీసీ సిబ్బంది విశ్రాంతి గదులు, పరిపాలనా విభాగాలు, శిక్షణ గది తదితర వసతులను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని వాణిజ్య సముదాయం, రెస్టారెంట్, హోటల్ ఏర్పాటుకు ప్రత్యేక స్థలాలను కేటాయించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. హుజూర్‌నగర్ పట్టణంలోని బస్‌స్టేషన్‌ను రూ. 3.50 కోట్ల వ్యయంతో పునరుద్ధరించి ఆధునికీకరించనున్నారు. ప్రతిపాదిత నమూనా ప్రకారం సుమారు రెండు ఎకరాల పరిధిలో, 28,392 చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణంతో రెండు అంతస్తుల టెర్మినల్ భవనాన్ని అభివృద్ధి చేయనున్నారు. విశాలమైన ప్లాట్‌ఫామ్, ప్రయాణికుల నిరీక్షణ ప్రాంగణం, వాణిజ్య స్థలాలు, పార్కింగ్ సదుపాయాలు, బస్సుల రాకపోకలకు అనువైన అంతర్గత మార్గాలను ఏర్పాటు చేయడం ద్వారా బస్‌స్టేషన్‌కు ఆధునిక రూపాన్ని తీసుకురానున్నారు. పునరుద్ధరణ పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. బస్‌స్టేషన్ అభివృద్ధి సందర్భంగా రాకపోకలు, ప్రయాణికుల భద్రతకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. నాణ్యతతో కూడిన పనులు.. వేగవంతమైన నిర్మాణంఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కోదాడ, హుజూర్‌నగర్ ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, గౌరవప్రదమైన ప్రయాణ వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. బస్‌స్టేషన్ అంటే కేవలం బస్సులు వచ్చి వెళ్లే ప్రదేశం మాత్రమే కాదని, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు సహా ప్రతి ప్రయాణికుడికి భరోసా కల్పించే ప్రజా సౌకర్య కేంద్రంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజా ధనంతో చేపడుతున్న నిర్మాణ పనుల్లో ప్రతి రూపాయి సద్వినియోగం కావాలని, నిర్మాణ నాణ్యతతో పాటు పనుల వేగానికి సమాన ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనవసర జాప్యానికి తావులేకుండా స్పష్టమైన కార్యాచరణతో రెండు బస్‌స్టేషన్ల అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కోదాడ, హుజూర్‌నగర్ బస్‌స్టేషన్లు ఆధునిక సౌకర్యాలతో అందుబాటులోకి వస్తే ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సేవలు లభించడంతో పాటు పట్టణాల అభివృద్ధికి దోహదపడతాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రయాణికుల అవసరాలు, భవిష్యత్ రవాణా డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

సమీక్షలో పాల్గొన్న అధికారులు ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ రెడ్డి, టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, చీఫ్ ఇంజనీర్ కవితతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి.... మా నేలకొండపల్లి బస్టాండ్ సమస్యని పట్టించుకోండి

### నేలకొండపల్లి సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మా బస్టాండ్ సమస్యను పట్టించుకోవాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని డిమాండ్ చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండు లేక పొట్టి శ్రీరాములు సెంటర్లో ప్రయాణికులు ఎండకి వానకి రోడ్లపై పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరి చివర 20 ఏళ్ల కిందట నిర్మించిన బస్టాండ్ లో ప్రయాణికులు కూర్చోవడానికి కూడా సరైన వసతులు లేవని కనీసం కరెంటు సౌకర్యం కూడా లేదని మంత్రి పొంగులేటి వెంటనే నేలకొండపల్లి బస్టాండ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. పిఎస్ఆర్ సెంటర్లో బస్సు షెల్టర్ నిర్మించాలని డిమాండ్ చేశారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.